



సంస్థాగతంపై.. కాంగ్రెస్ దృష్టి!

- జిల్లాలో స్థానిక ఎన్నికలకు ముందే పార్టీ బలోపేతంపై చర్యలు
- బ్లాక్ స్థాయి నుంచి జిల్లా స్థాయి పార్టీ పదవుల భర్తీకి సన్నాహాలు
- కమిటీలు ఏర్పాటు చేసేందుకు దృష్టి సారించిన అధికార పార్టీ
- ఈ నెల 30లోగా అన్ని కమిటీలు నియమించాలని అధిష్ఠానం ఆదేశాలు
- జిల్లా, మండల అధ్యక్ష పదవులకు పోటాపోటీ
- కమిటీల ఎంపికకు ఇన్‌చార్జీలకు, ముఖ్యనేతలకు సవాళ్లే
- అన్ని నియోజకవర్గాల్లోనూ నెలకొంటున్న వర్గపోరు
- ఉమ్మడి జిల్లా ఇన్‌చార్జీగా హజ్మతుల్లా ఉస్సేన్ నియామకం
- ఇంతకుముందే పార్లమెంట్ ఇన్‌చార్జీల నియామకం
- గతంలో ఒక్కో జిల్లాకు ఇద్దరు పరిశీలకులను నియమించిన అధిష్ఠానం

కామారెడ్డి, జూలై 8(ఆంధ్రజ్యోతి): స్థానిక సంస్థల ఎన్నికలంటే ముందే అధికార పార్టీని క్షేత్రస్థాయిలో, సంస్థా గతంలో బలోపేతం చేసేందుకు ఆ పార్టీ అధిష్ఠానం దృష్టి పెట్టింది. సంస్థాగత ఎన్నికల తర్వాతే స్థానిక సంస్థల ఎన్నికలకు పోవాలని పార్టీ ఓ నిర్ణయానికి వచ్చినట్లు తెలుస్తోంది. ఇందులో భాగంగా ఇప్పటికే టీపీసీసీ కార్యవర్గాన్ని నియమించింది. ఇక ఆయా జిల్లాలోని జిల్లా, మండల, గ్రామ, బ్లాక్‌స్థాయి కమిటీలను నియమించేందుకు చర్యలు చేపట్టింది. ఈ నెల 30లోగా అన్ని కమిటీలను నియమించాలని పార్టీ అధిష్ఠానం నిర్ణయించింది. ఇందులో భాగంగానే ఉమ్మడి జిల్లాల వారీగా ఇన్‌చార్జీలను కాంగ్రెస్ ప్రకటించింది. ఇదివరకే పార్లమెంట్ నియోజకవర్గానికి ఒక ఇన్‌చార్జీని నియమించగా గతంలో ఒక్కో జిల్లాకు ఇద్దరు పరిశీలకులను నియమించారు. అయితే ఉమ్మడి జిల్లాలో అన్ని నియోజకవర్గాల్లోనూ కాంగ్రెస్ ముఖ్యనేతల్లో విభేదాలు ఉన్నాయి. వర్గపోరు నెలకొంటుంది. అయితే ఆయా నియోజకవర్గాల్లో ఉన్న ముఖ్యనేతల మధ్య ఇన్‌చార్జీలు ఏ స్థాయిలో సమన్వయం కుదుర్చుతారో చూడాలి.

కమిటీల నియామకానికి కసరత్తు

అధికార కాంగ్రెస్ పార్టీలో జిల్లా, మండల, గ్రామ, బ్లాక్ స్థాయి కమిటీల నియామకానికి అధిష్ఠానం కసరత్తు చేపడుతోంది. పార్టీ పదవుల పంపకంపై క్షేత్రస్థాయిలో పార్టీలోని ముఖ్యనేతల అభిప్రాయ సేకరణ నిర్వహించి ఆశావహుల నుంచి దరఖాస్తులు స్వీకరించారు. వీటికి పలు నియోజకవర్గాల్లోని ఆయా కమిటీల కోసం మంచి స్పందన లభించింది. మండల, బ్లాక్ అధ్యక్ష పదవులకు పదుల సంఖ్యలోనే దరఖాస్తులు వచ్చాయి. డీసీసీ అధ్యక్ష పదవులకు కూడా భారీగానే డిమాండ్ ఉంది. పలువురు కీలక నేతలు ఈ పదవులను ఆశిస్తున్నారు. పదవుల కోసం ఎక్కువ మంది దరఖాస్తు చేసుకోవడంతో వీరి ఎంపిక నాయకత్వానికి సవాల్‌గా మారనుంది. దరఖాస్తులను క్షేత్రస్థాయిలో పరిశీలించిన తర్వాతే అర్హత ఉన్న నేతల పేర్లను సిఫారస్ చేస్తూ జాబితాను పీసీసీకి పంపనున్నారు. గ్రామ, మండల అధ్యక్ష పదవులకు సంబంధించి ఐదుగురు పేర్లను బ్లాక్ అధ్యక్ష పదవులకు ముగ్గురు పేర్లను టీపీసీసీకి పంపనున్నారు. పదవుల పంపిణీలో సామాజిక సమీకరణాలను పరిగణలోకి తీసుకోనున్నారు. ఇటీవల అభిప్రాయ సేకరణ చేసిన సమయంలో పరిశీలకులు ఆశావహులతో భేటీ అయి పార్టీ నిర్ణయాలకు కట్టుబడి ఉండాలని చెప్పారు. అయితే కాంగ్రెస్ జిల్లా కమిటీ ముఖ్యనేతలతో ఉమ్మడి జిల్లా ఇన్‌చార్జ్ హజ్మతుల్లా ఉస్సేన్ బుధవారం సమావేశం కానున్నట్లు తెలిసింది.

ఇన్‌చార్జీల నియామకం

సంస్థాగత ఎన్నికల కోసం అధిష్ఠానం వివిధ క్యాడర్‌లో ఇన్‌చార్జీలను నియమించింది. ఇప్పటికే ఏప్రిల్‌లో ప్రతీ జిల్లాకు ఇద్దరు పరిశీలకులుగా సత్యనారాయణగౌడ్, వేణుగోపాల్‌లను నియమించిన విషయం తెలిసిందే. గత ఐదు రోజుల కిందట పార్లమెంట్ ఇన్‌చార్జీలను నియమించింది. గత నెలరోజుల కిందట ఉమ్మడి జిల్లా ఇన్‌చార్జ్ మంత్రిని అధిష్ఠానం మార్చింది. గతంలో ఇన్‌చార్జ్ మంత్రిగా మార్చిన జూపల్లి కృష్ణారావు స్థానంలో గ్రామీణా, మహిళ శిశు సంక్షేమ శాఖ మంత్రి సీతక్కకు ఇచ్చారు. జహీరాబాద్ పార్లమెంట్ ఇన్‌చార్జ్‌గా బండి రమేష్‌ను నియమించగా ఇతని కింద మరో ముగ్గురు పీసీసీ జనరల్ సెక్రెటరీలైన ఉప్పల్ శ్రీనివాస్, యాదవ్, తారాసింగ్‌లను నియమించారు. ఈ ముగ్గురికి రెండు అసెంబ్లీ నియోజకవర్గాల చొప్పున వర్క్ డివైడ్ చేశారు. రెండ్రోజుల క్రితం ఉమ్మడి జిల్లా ఇన్‌చార్జ్‌గా వక్ఫ్‌బోర్డు చైర్మన్ హజ్మతుల్లా ఉస్సేన్‌ను నియమించారు. వీరంతా సంస్థాగత ఎన్నికల కోసం కసరత్తు చేయనున్నారు. జిల్లా, మండల, గ్రామ, బ్లాక్ స్థాయి కమిటీల నియామకానికి చర్యలు తీసుకోనున్నారు.

అన్ని నియోజకవర్గాల్లో వర్గపోరు

ఉమ్మడి జిల్లా నుంచి మంత్రివర్గంలో ఒకరికి కూడా స్థానం లేకపోవడంతో పార్టీ ఎదుగుదలపై మరింత ప్రభావం చూపుతోంది. టీపీసీసీ అధ్యక్షుడిగా మహేష్ కుమార్‌గౌడ్ ఉమ్మడి జిల్లా వాసి అయినప్పటికీ ఇరు జిల్లాలో అన్ని నియోజకవర్గాల్లోనూ కాంగ్రెస్‌లో అంతర్గత కలహాలు కొనసాగుతునే ఉన్నాయి. ఎమ్మెల్యేలతో పాటు సెకండ్ క్యాడర్ నేతల మధ్య వర్గపోరు నెలకొంటునే ఉంది. ఎన్నికలకు ముందు అధికారంలోకి వచ్చిన తర్వాత కొందరు నేతలు కాంగ్రెస్‌లో చేరిన విషయం తెలిసిందే. అయితే పాత, కొత్త నేతల మధ్య అనేక చోట్ల

(మిగతా 8వ పేజీలో)



లక్ష్మీదేవునిపల్లిలో బస్టాండ్‌ను ప్రారంభిస్తున్న వెంకన్న

పార్టీలకు అతీతంగా గ్రామాలను అభివృద్ధి చేసుకోవాలి

- ఎమ్మెల్సీ గోరెటి వెంకన్న

భిక్కనూరు, జూలై 8(ఆంధ్రజ్యోతి): రాజకీయ పార్టీలకు అతీతంగా గ్రామాలను, పల్లెలను అభివృద్ధి చేసుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉందని ఎమ్మెల్సీ, ప్రజా గాయకుడు గోరెటి వెంకన్న అన్నారు. మంగళవారం భిక్కనూరు మండలంలోని లక్ష్మీదేవునిపల్లి గ్రామంలో కొత్త నర్సింలు వారి తండ్రి మల్లయ్య జ్ఞాపకార్థం నిర్మించిన బస్టాండ్‌ను ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా రెడ్డి ఫంక్షన్‌హాల్‌లో ఏర్పాటు చేసిన ప్రత్యేక కార్యక్రమంలో మాట్లాడుతూ తాను ఇప్పటి వరకు పర్యటించిన పట్టణాలు, గ్రామాలు, పల్లెల కన్నా లక్ష్మీదేవునిపల్లి గ్రామం ఎంతో ఆహ్లాదకరంగా ఉందని అన్నారు. గ్రామంలో అందరూ కలిసిమెలిసి వ్యవసాయం చేసుకుంటూ ఆనందంగా గడపటం ఎంతో సంతోషంగా ఉందన్నారు. రైతే రాజు అని, కలెక్టర్ కంటే రైతే గొప్పని అన్నారు. రైతులు పండించే పంటలకు గిట్టుబాటు ధర వచ్చేలా పార్టీలకు అతీతంగా మనమంతా పోరాడాల్సిన అవసరం ఉందన్నారు. ప్రతి ఒక్కరూ ప్లాస్టిక్ వాడకాన్ని తగ్గించాలని, రైతులు సేంద్రియ వ్యవసాయానికి ఎక్కువ ఆసక్తి చూపాలన్నారు. కల్తీ ఆయిల్ వాడకాన్ని తగ్గించి గానుగ నూనె వాడి సంపూర్ణ ఆరోగ్యం పొందాలన్నారు. గ్రామస్థుల మేలుకోరి బస్టాండ్‌ను నిర్మించిన కొత్త నర్సింలును అభినందించారు. ఈ మేరకు వెంకన్నను గ్రామస్థులు ఘనంగా సన్మానించారు. అనంతరం ఆయనతో సెల్ఫీలు దిగేందుకు యువకులు, గ్రామస్థులు పోటీ పడ్డారు. ఈ కార్యక్రమంలో వీడీసీ చైర్మన్ పరమేశ్వర్‌రెడ్డి, కామారెడ్డి బార్ అసోసియేషన్ అధ్యక్షుడు నంద రమేష్, క్యాతం సిద్ధరాములు, వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వెంకట్రాములు, మాజీ కౌన్సిలర్ చంద్రశేఖర్, గ్రామస్థులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.



గోదాంలోకి యూరియా బస్తాలను దించుతున్న దృశ్యం

వినియోగంలోకి గోదాం

ఆంధ్రజ్యోతి ఎఫెక్ట్

గాంధారి, జూలై 8: మండలంలోని నేరల్ తండాలో నూతనంగా నిర్మించిన సొసైటీ గోదాం వినియోగంలోకి రాకపోవడంతో రైతులకు ఉపయోగపడని గోదాం' అని 'ఆంధ్రజ్యోతి'లో సోమవారం ప్రచురితమైన కథనానికి వ్యవసాయాధికారులు స్పందించారు. మంగళవారం గోదాం లైసెన్స్ పూర్తిచేసి అందులోకి ఎరువులను దించారు. దీంతో 4 గ్రామాల రైతులకు రవాణా ఖర్చు తగ్గుతుందని రైతులు పేర్కొన్నారు. గోదాంలోకి ఎరువులు రావడంతో రైతులు హర్షం వ్యక్తం చేశారు. బుధ వారం డీసీసీబీ జిల్లా డైరెక్టర్ సాయికుమార్, కార్యదర్శి సాయిలు, డైరెక్టర్‌లు నెహ్రూ, లక్ష్మణ్ తదితరులు పాల్గొన్నారు.

అధ్వానంగా ఊర చెరువు కాలువ

- ఏళ్లుగా నిండిపోయిన పూడిక
- పట్టించుకోని అధికారులు



7

గాడిద పాలు.. మహా ఖరీదు

- 'జండూ బామ్' సీసా పాలు రూ.60 నుంచి రూ.100 వరకు విక్రయాలు



7

ప్రశ్నార్థకంగా అడవుల సంరక్షణ!

- ఆక్రమణకు గురవుతున్న అటవీ భూములు
- పట్టించుకోని సంబంధిత అధికారులు



7



అధికారులతో మాట్లాడుతున్న కలెక్టర్

మంత్రి సూచించిన పనులను 15 రోజుల్లో కార్యాచరణలోకి తీసుకురావాలి

కామారెడ్డి టౌన్, జూలై 8(ఆంధ్రజ్యోతి): జుక్కల్‌లో మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి సోమవారం నిర్వహించిన సమావేశంలో సూచించిన పనులపై 15 రోజుల్లో కార్యాచరణలోకి తీసుకురావాలని కలెక్టర్ ఆశీష్ సాంగ్వాన్ అధికారులను ఆదేశించారు. నిరంతరాయ విద్యుత్ సరఫరా కోసం జిల్లాలో అదనంగా అవసరమైన సబ్‌స్టేషన్ల మంజూరి కోసం ఎన్‌పీడీసీఎల్ ఉన్నతాధికారులకు ప్రతిపాదన పంపాలని విద్యుత్‌శాఖ అధికారులకు ఆదేశించారు. జుక్కల్ నియోజకవర్గంలో ఎక్కడ తాగునీటి సమస్య రాకుండా క్షేత్రస్థాయిలో పరిశీలించి అవసరమైన అదనపు తాగునీటి వనరుల ఏర్పాటుకు ప్రతిపాదనలు పంపాలని తెలిపారు. అటవీ ప్రాంతాల గుండా మిషన్ భగీరథ తాగునీటి పైప్‌లైన్ వేసేందుకు అటవీ, ఆర్‌డబ్ల్యుఎస్ అధికారులు అటవీ చట్టాల ప్రకారం చర్యలు తీసుకోవాలని తెలిపారు. జుక్కల్ హెల్త్ సెంటర్‌లో ప్రజల ఆరోగ్య సౌకర్యాలను మరింత మెరుగు పరిచేందుకు వంద పడకల ఆసుపత్రిగా అప్‌గ్రేడ్ చేసేందుకు, ట్రామాకేర్ సెంటర్‌ను ఏర్పాటు చేసేందుకు ప్రభుత్వానికి ప్రతిపాదనలు సిద్ధం చేయాలని తెలిపారు. ఈ సమావేశంలో అటవీశాఖాధికారి నిఖిత, అదనపు కలెక్టర్‌లు విక్టర్, చందర్‌నాయక్, డీపీవో తిరుమల ప్రసాద్, హౌజింగ్ పీడీ విజయ్‌పాల్, డీఎంహెచ్‌వో చంద్రశేఖర్, డీటీడీవో సతీష్ యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

ప్రతీ మహిళ సంఘంలో సభ్యత్వం తీసుకోవాలి

18 సంవత్సరాలు నిండిన ప్రతీ మహిళ సంఘంలో సభ్యత్వం తీసుకోవాలని కలెక్టర్ ఆశీష్ సాంగ్వాన్ అన్నారు. మంగళవారం ఇందిరామహిళ శక్తిలో భాగంగా మండల సమాఖ్యలో ప్రత్యేక సమావేశం నిర్వహించి మాట్లాడారు. మహిళ శక్తిలో భాగంగా ప్రతి 18 సంవత్సరాలు నిండిన మహిళ సంఘం నందు సభ్యత్వం తీసుకునేలా సిబ్బంది చూసుకోవాలని సూచించారు. ప్యాడీ కొనుగోలు కేంద్రాలు ఈసారి బాగా చేశారని ఇక ముందు కొనుగోలు కేంద్రాలు పెరుగుతాయని ఇంకా బాగా చేయాలని తెలిపారు. ముఖ్యంగా బ్యాంక్ లింకేజీ టార్గెట్‌ను 100 శాతం పూర్తి చేయాలని సూచించారు. డ్రోన్ ఏర్పాటు చేసుకుని వ్యవసాయ సంబంధ ఎరువులు, పురుగుల మందులు పిచికారీ చేసుకోవాలని తెలిపారు. జిల్లా సమాఖ్య భవన నిర్మాణం మండల సమాఖ్య వారు పర్యవేక్షించాలని తెలిపారు.

ప్రభుత్వ పాఠశాల పరిశీలన

కామారెడ్డి జిల్లా కేంద్రంలోని జడ్పీహెచ్‌ఎస్ ప్రభుత్వ పాఠశాలను మంగళవారం కలెక్టర్ ఆశీష్ సాంగ్వాన్ పరిశీలించారు. పాఠశాలలో కల్పిస్తున్న మౌలిక వసతులు, అందిస్తున్న విద్య, మిడ్‌డే మిల్స్‌పై విద్యార్థులతో చర్చించారు. పాఠశాలలో విద్యార్థులకు అందిస్తున్న మధ్యాహ్న భోజనాన్ని ప్రతిరోజూ మెనూ ప్రకారం అందించాలని ఏజెన్సీ నిర్వాహకులకు సూచించారు. ఉపాధ్యాయులందరూ సమయపాలన పాటిస్తు విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందించాలన్నారు.

ఓటరు నమోదు ప్రక్రియ పకడ్బందీగా చేపట్టాలి

సబ్ కలెక్టర్ కిరణ్మయి



బీర్కూర్‌లో మాట్లాడుతున్న సబ్ కలెక్టర్ కిరణ్మయి

బీర్కూర్, జూలై 8 (ఆంధ్రజ్యోతి): ఓటరు నమోదు ప్రక్రియ పకడ్బందీగా చేపట్టాలని బాన్సువాడ సబ్ కలెక్టర్ కిరణ్మయి బీఎల్‌వోలకు సూచించారు. కేంద్ర ఎన్నికల సంఘం ఆదేశాల మేరకు మంగళవారం బీర్కూర్ మండల కేంద్రంలోని రైతు వేదికలో బీర్కూర్, నసురుల్లాబాద్ మండలాల బీఎల్‌వోలకు శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా బాన్సువాడ సబ్ కలెక్టర్ హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ బీఎల్‌వోలు ఇంటింటికీ తిరుగుతూ ఓటరు నమోదు కార్యక్రమం పక్కాగా చేయాలన్నారు. ఓటరు జాబితాను వారికి చూపించి కుటుంబ సభ్యులు అందరూ ఓటరుగా ఉన్నారా లేరా, ఉంటే వారి వివరాల్లో ఏమైన తప్పులు ఉన్నాయో అడిగి తెలుసుకోవాలన్నారు. 18 ఏళ్లు నిండిన వారు ఎంత మంది ఉన్నారు? వారందరి పేర్లు జాబితాలో ఉన్నాయా లేవా తెలుసుకోవాలన్నారు. కుటుంబ సభ్యులలో ఎవరైనా శాశ్వత వలస వెళ్లారా అనేది కనుక్కోవాలన్నారు. దివ్యాంగులు ఎవరైనా ఉన్నారా అనే వివరాలు అడిగి తెలుసుకోవాలన్నారు. బీఎల్‌వోలు హుందాతనంతో కూడిన వస్త్రధారణతో మర్యాదగా మెలగాలని, సౌమ్యంగా, మృదువుగా వ్యవహరించాలన్నారు. ఈ కార్యక్రమంలో బీర్కూర్, నసురుల్లాబాద్ తహసీల్దార్లు లత, సువర్ణ, డిప్యూటీ తహసీల్దార్ రవికుమార్, బావయ్య, ఆర్ఐ పూల్‌సింగ్, రెండు మండలాల బీఎల్‌వోలు తదితరులు పాల్గొన్నారు.

ఇళ్ల నిర్మాణ పనులను వేగవంతం చేయాలి

బీర్కూర్: ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణ పనులను వేగవంతం చేసేలా చర్యలు తీసుకోవాలని సబ్ కలెక్టర్ కిరణ్మయి అధికారులను ఆదేశించారు. మంగళవారం ఆమె బీర్కూర్ మండలం చించొల్లి గ్రామంలో పర్యటించారు. గ్రామంలో కొనసాగుతున్న ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణ పనులను పరిశీలించారు. చించొల్లిలో ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణ పనులను లబ్ధిదారులు ఎందుకు ప్రారంభించడం లేదని, అందుకు గల కారణాలను అడిగి తెలుసుకున్నారు. ఆర్థిక సమస్యలు ఉంటే డ్వాక్రా సంఘాల ద్వారా లక్ష రూపాయల రుణ సౌకర్యం కల్పిస్తామని అన్నారు. లబ్ధిదారులు డ్వాక్రా సంఘంలో సభ్యురాలై ఉంటే రుణం మంజూరు చేస్తామన్నారు. పనులు ప్రారంభించి లబ్ధిదారులతో మాట్లాడి పనులు ప్రారంభించేలా అధికారులు చర్యలు తీసుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో మహబూబ్, పంచాయతీ కార్యదర్శి, గ్రామ ప్రజలు, లబ్ధిదారులు తదితరులు పాల్గొన్నారు.



ప్రత్యేక పూజలు నిర్వహిస్తున్న గిరిజనులు

వైభవంగా సీత్లా పండుగ

రామారెడ్డి, జూలై 8 (ఆంధ్రజ్యోతి): మండలంలోని జగదాంబ తండా, స్కూల్ తండా, బట్టు తండా, రెడ్డిపేట్ గ్రామ పంచాయతీ పరిధిలోని ఘనపూర్ ఆర్ తండాల్లో సైతం సీత్లా పండుగ వేడుకలను మంగళవారం వైభవంగా నిర్వహించారు. తండాల్లోని గిరిజన మహిళలు ప్రత్యేకంగా అలంకరించిన గూడాలను, రాగి మంచి నీరును తీసుకుని దేవుళ్ల పూజలు నిర్వహించారు. పెద్దలు, మహిళలు, యువకులు ఆలయాల్లోని దేవుళ్లకు ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా వర్షాకాలంలో వర్షాలు బాగా కురవాలని, పంటలు బాగా పండాలని, అందరూ క్షేమంగా ఉండాలని ప్రత్యేక పూజలు నిర్వహించి మొక్కులు మొక్కారు. ఈ కార్యక్రమంలో సర్పంచులు, మాజీ ఎంపీటీసీలు, పెద్దలు బిక్యా నాయక్, కార్ బారీ పంతులు, మహిళలు, నాయకులు, యువతీ, యువకులు తదితరులు పాల్గొన్నారు.

మెడికల్ కళాశాల, ఆసుపత్రికి
పూర్తిస్థాయి అధికారుల నియామకం

కామారెడ్డి టౌన్, జూలై 8(ఆంధ్రజ్యోతి): కామారెడ్డి జిల్లా కేంద్రంలోని మెడికల్ కళాశాల, జీజీహెచ్ ఆసుపత్రికి పూర్తిస్థాయి అధికారులను నియ మిస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. కళాశాల ఏర్పడినప్పటి నుం చి ఇన్‌చార్జీలతో నెట్టుకొస్తుండగా ప్రస్తుతం పూర్తిస్థాయి బాధ్యతలతో డాక్టర్ వాలియా ప్రిన్సిపాల్‌గా రానున్నారు. అదేవిధంగా గవర్నమెంట్ జన రల్ ఆసుపత్రి సూపరింటెండెంట్‌గా ఇన్‌చార్జీలు బాధ్యతలు నిర్వర్తించగా ప్రస్తుతం పూర్తిస్థాయి బాధ్యతలతో డాక్టర్ వెంకటేశ్వర్లు రానున్నారు. జీజీ హెచ్ సూపరింటెండెంట్‌గా రానున్న వెంకటేశ్వర్లు గతంలో కామారెడ్డి మెడికల్ కళాశాల ఇన్‌చార్జ్ ప్రిన్సిపాల్‌గా బాధ్యతలు నిర్వర్తించారు. ఆ తర్వాత ఇన్‌చార్జీ బాధ్యతల నుంచి తప్పుకొని మహేశ్వరం వెళ్లారు. ప్రస్తు తం అక్కడి నుంచి బదిలీపై జిల్లాకు సూపరింటెండెంట్‌గా రానున్నారు.

కార్మికుల సమస్యలను పరిష్కరించాలి

కామారెడ్డి టౌన్, జూలై 8(ఆంధ్రజ్యోతి): కామారెడ్డి మున్సిపల్‌లో పని చేస్తున్న కార్మికుల సమస్యలను పరిష్కరించాలని మున్సిపల్ యూనియన్ జిల్లా అధ్యక్షుడు రాజనర్సు అన్నారు. మంగళవారం కమిషనర్ రాజేందర్‌రెడ్డికి సమస్యల పరిష్కారం కోరుతూ వినతి పత్రం అందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ మధ్యకాలంలో మరణించిన వారి కుటుంబంలో ఒకరికి ఉద్యోగం ఇవ్వాలని జీవో ఉన్నప్పటికి అమలు కావడం లేదన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు ఎల్లయ్య, దీవెన, శివరాజవ్వ తదితరులు పాల్గొన్నారు.



రామేశ్వర్‌పల్లిలో ఈత మొక్కలు నాటుతున్న దృశ్యం

పండుగలా వన మహోత్సవం

- గ్రంథాలయ సంస్థ జిల్లా చైర్మన్ చంద్రకాంత్‌రెడ్డి

భిక్కనూరు, జూలై 8(ఆంధ్రజ్యోతి): ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా నిర్వహిస్తున్న వన మహోత్సవం కార్యక్రమాన్ని పండుగలా నిర్వహించడం జరుగుతుందని గ్రంథాలయ సంస్థ జిల్లా చైర్మన్ మద్ది చంద్రకాంత్‌రెడ్డి, టీపీసీసీ ప్రధాన కార్యదర్శి బద్దం ఇంద్రకరణ్‌రెడ్డి అన్నారు. మంగళవారం మండలంలోని రామేశ్వర్‌పల్లి గ్రామంలో చెరువు కట్టపై ఎక్సైజ్‌శాఖ దోమకొండ సీఐ మధుసూదన్‌రావు ఆధ్వర్యంలో ఈత మొక్కలను నాటారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మొక్కల పెంపకంతోనే మానవ మనుగడ సాగుతుందని, భవిష్యత్ తరాలకు చక్కటి ఆహ్లాదకరమైన వాతావరణాన్ని అందించేందుకు ప్రతి ఒక్కరూ విరివిగా మొక్కలు నాటాలన్నారు. ప్రతీ ఇంటికి మొక్కలు పంపిణీ చేసి వాటిని నాటి సంరక్షించే విధంగా చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు. ప్రతి ఒక్కరూ ఈ కార్యక్రమంలో పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో రాజ్‌కిరణ్‌రెడ్డి, మాజీ ఎంపీపీ గాల్‌రెడ్డి, నాయకులు, ఎక్సైజ్ శాఖ సిబ్బంది, గ్రామస్థులు పాల్గొన్నారు.

కాలభైరవ స్వామి ఆలయంలో సింధూర పూజలు



కాలభైరవ స్వామి ఆలయంలో పూజలు నిర్వహిస్తున్న భక్తులు

రామారెడ్డి, జూలై 8 (ఆంధ్రజ్యోతి): మండల కేంద్రంలోని కాలభైరవ స్వామి ఆలయంలో సింధూర పూజలు నిర్వహించారు. గర్భగుడిలో ఆలయ పురోహితులు శ్రీనివాస్‌శర్మ మంత్రోచ్చారణలతో సంతతధారాభిషేకం, క్షీరాభిషేకం, సింధూర, ప్రత్యేక పూజలు నిర్వహించారు. హోమం, యజ్ఞం, కొబ్బరి కాయలు కట్టడం, జెండా ఆవిష్కరణ తదితర కార్యక్రమాలు నిర్వహించారు. ఆలయ ఆవరణలో ఉన్న బాయి వద్ద స్నానాలు చేసి తడి బట్టలతో దేవున్ని దర్శించుకుని నీటితో దేవునికి స్నానం చేయించారు. వివిధ రకాల పూజలు నిర్వహించి వివిధ రకాల పుష్పాలతో దేవున్ని అందంగా అలంకరించారు. కామారెడ్డి జిల్లాతో పాటు రాష్ట్ర రాజధాని హైదరాబాద్, నిజామాబాద్, కరీంనగర్, రాజన్న సిరిసిల్ల, మెదక్, సిద్దిపేట, జగిత్యాల తదితర జిల్లాల భక్తులు అధిక సంఖ్యలో హాజరైన మొక్కులు చెల్లించుకున్నారు. శనేశ్వర ఆలయం, నాగ దేవతకు, నవ గ్రాహాల దేవుళ్ల విగ్రహాలను దర్శించుకుని మొక్కులు చెల్లించుకున్నారు.

సీజనల్ వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండాలి

● జిల్లా మలేరియా అధికారి తుకారాం రాథోడ్



కోటగిరిలో వివరాలు సేకరిస్తున్న జిల్లా మలేరియా అధికారి

కోటగిరి,జూలై8(ఆంధ్రజ్యోతి): సీజనల్ వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండాలని వైద్య సిబ్బందికి జిల్లా మలేరియా అధికారి తుకారాం రాథోడ్ సూచించారు. కోటగిరి, పొతంగల్ మండల కేంద్రాల్లో మంగళవారం ఆయన పర్యటించారు. కోటగిరి మండల కేంద్రంలో డెంగ్యూ పాజిటివ్ కేసులను ఆయన పరిశీలించారు. వారి ఆరోగ్య పరిస్థితులను వాకబు చేశారు. అనంతరం గ్రామ పంచాయతీ కార్యాలయంలో పారిశుధ్య సమస్యలపై పలు సూచనలు చేశారు. పరిసరాల శుభ్రత, లార్వా సర్వే, మురికి కాలువలపైన, నీటి కాలువలపైన స్ప్రే చేపట్టాలని సూచించారు. పొతంగల్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ఆరోగ్య సిబ్బందితో సమావేశమయ్యారు. సీజనల్ వ్యాధుల పట్ల నిర్లక్ష్యం చేయరాదని ప్రతిరోజు గ్రామాలలో ఆరోగ్య సర్వే సక్రమంగా నిర్వహించాలన్నారు. డెంగ్యూ నివారణ అదుపునకు గ్రామాలలో తగిన చర్యలు తీసుకోవాలని సూచించారు. ఫ్రైడే డ్రైడేపైన ప్రజలకు అవగాహన కల్పించడంతో పాటు పాఠశాలలో అవగాహన సదస్సులు నిర్వహించాలన్నారు. ఈ కార్యక్రమంలో సబ్ యూనిట్ అధికారి గోవర్ధన్, సూపర్‌వైజర్ సునీత, పంచాయతీ కార్యదర్శి ముజాఫర్ బేగ్, ఆరోగ్య కార్యకర్త లలిత తదితరులు పాల్గొన్నారు.

రుద్రూరు: ఆసుపత్రిలో రోగులకు మెరుగైన వైద్య సేవలు అందించాలని జిల్లా మలేరియా వైద్యాధికారి డాక్టర్ తుకారాం రాథోడ్ అన్నారు. మంగళవారం రుద్రూరు మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని జిల్లా మలేరియా వైద్యాధికారి డాక్టర్ తుకారాం రాథోడ్ ఆకస్మికంగా తనిఖీ నిర్వహించారు. ఆరోగ్య కేంద్రంలోని పలు రికార్డులను పరిశీలించారు. ఆసుపత్రికి వచ్చే రోగులకు మెరుగైన వైద్య సేవలు అందించాలని వైద్య సిబ్బందికి ఆదేశించారు. ప్రతి శుక్రవారం ఫ్రైడే డ్రైడే కార్యక్రమాన్ని సక్రమంగా నిర్వహించాలన్నారు. ఆయన వెంట మెడికల్ ఆఫీసర్ డాక్టర్ అయేషా సిద్దిఖ, సూపర్‌వైజర్ రవి, వైద్య సిబ్బంది తదితరులున్నారు.

వ్యవసాయదారులకు అంతరాయం లేకుండా కరెంట్ అందిస్తాం: ఎస్ఈ



రెంజల్ ఫీడర్‌లను ప్రారంభిస్తున్న ట్రాన్స్‌కో ఎస్ఈ రవీందర్

రెంజల్,జూలై8(ఆంధ్రజ్యోతి): వ్యవసాయదారులకు అంతరాయం లేకుండా నిరంత కరెంట్ అందిస్తామని ట్రాన్స్‌కో ఎస్ఈ రవీందర్ అన్నారు. రెంజల్ మండల కేంద్రంలోని సబ్ స్టేషన్‌లో 30లక్షల వ్యయంతో నిర్మించిన మూడు ఫీడర్‌లను ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లాలో కరెంట్ కోత లేకుండా నిరంతరాయంగా 24గంటలు అందిస్తామని, ముఖ్యంగా రైతుల వ్యవసాయదారులకు ఎటువంటి అంతరాయం కలిగించకుండా కరెంట్ సరఫరా అందిస్తున్నామని ఆయన అన్నారు. వేసవికాలంలో 688 ట్రాన్స్‌ఫార్మర్‌లు ఓవర్ లోడ్ గుర్తించడం జరిగిందని, 3కోట్ల వ్యయంతో మరమ్మత్తులకు డిస్ట్రిబ్యూషన్ చేయడంతో పాటు జిల్లాలో కొత్తగా పది స్టేషన్‌లు మంజూరు చేయడం జరిగిందన్నారు. ఈ పది స్టేషన్‌లలో మూడు సబ్ స్టేషన్‌లలో పనులు ప్రారంభమయ్యాయని అన్నారు. నిరంతరాయంగా కరెంట్ సరఫరాలో ఎటువంటి లోపాలు లేకుండా అందించడం జరుగుతుందని అన్నారు. ప్రభుత్వం గృహ అవసరాలతో పాటు వ్యవసాయానికి అంతరాయం లేకుండా కరెంట్‌ను అందించడం జరుగుతుందని అన్నారు. ఏమైన కరెంట్ సమస్యలు ఉంటే తమ దృష్టికి తీసుకురావాలని తక్షణమే పరిష్కర చర్యలు చేపడతామన్నారు. వర్షాకాలం దృష్ట్యా అన్ని ఏర్పాట్లు చేయడం జరిగిందన్నారు. గ్రామాలలో ఉన్న సబ్ స్టేషన్‌లో లైన్‌మెన్‌లతో నివేదికలు తెప్పించుకుని ఎటువంటి సమస్యలు తలెత్తకుండా చర్యలు చేపట్టడం జరుగుతుందని ఆయన అన్నారు. ఆయన వెంట ట్రాన్స్‌కో డీఈ, ఏఈ, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

డ్రంకెన్ డ్రైవ్‌లో రెండు రోజుల జైలు

వర్ని,జూలై 8(ఆంధ్రజ్యోతి):మద్యం తాగిబండి నడిపిన ఓవ్యక్తికి రెండు రోజుల జైలుశిక్ష విధించారు.ఈనెల 3వతేదిన తగిలేపల్లి గ్రామ నివాసుడైన గోపాల్‌శంకర్ 28సంవత్సరాలు.మద్యంతాగి వాహనం నడపగా కేసు నమోదు చేసిన వర్ని పోలీసులు సెకండ్‌క్లాస్ న్యాయాధికారి ముందు హాజరుపరచగా న్యాయాధికారి రెండు రోజులజైలు శిక్ష విధించారు.

బీర్కూర్‌లో మహిళా శక్తి సంబరాలు

బీర్కూర్, జూలై 8 (ఆంధ్రజ్యోతి): బీర్కూర్ మండల కేంద్రంలోని స్త్రీ శక్తి భవనంలో మంగళవారం మహిళా శక్తి సంబరాలు ఘనంగా నిర్వహించారు. ఇందులో భాగంగా మండల సమాఖ్య ప్రత్యేక సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఐకేపీ డీపీఎం సాయిలు మాట్లాడుతూ మహిళలు ఆర్థికంగా అభివృద్ధి చెందాలనే ఉద్దేశంతో డ్వాక్రా సంఘాల ద్వారా మహిళలకు రుణాలు అందిస్తున్నామన్నారు. గ్రామాలలో కొత్త సంఘాల ఏర్పాటు చేయాలన్నారు. వికలాంగుల సంఘాలు, 60 సంవత్సరాలపై బడిన వారికి పెద్దల సంఘాలు ఏర్పాటు చేయాలన్నారు. ప్రభుత్వం మహిళల ఆదాయాభివృద్ధి కోసం చిన్నచిన్న వ్యాపారం కోసంబ్యాంకు రుణాలు, స్త్రీనిధి రుణాలు అందించడంతో పాటు ప్రమాద బీమా,లోన్ బీమా సౌకర్యం కల్పిస్తున్నామని అన్నారు. వన మహోత్సంలో భాగంగా ఇంటి ఆవరణలో మొక్కలు నాటాలన్నారు. మార్కెటింగ్, కార్యక్రమం విద్యార్థులకు యూనిఫామ్ కుట్టడం, 2025-2026 కార్యచరణ 100 రుణాల రికవరీ, రుణాలు అందించడం తదితర అంశాలపై చర్చించారు. ఈ సమావేశంలో మహిళాసమాఖ్య అధ్యక్షురాలు సుభద్ర, ఎంపీడీవో మహబూబ్, డీపీఎం సాయిలు, ఏపీఎంగంగాధర్, ఏపీవో అక్మల్, జీపీ సెక్రటరీ, సీసీలు, వీవోఏలు, అధ్యక్షురాళ్ళు పాల్గొన్నారు.

సోయాబీన్ పంట పరిశీలన


మద్నూర్, జూలై 8 (ఆంధ్రజ్యోతి) : మద్నూర్ మండలం మేనూర్, మెగా గ్రామాలలో ఎన్ఎంఈవో (నేషనల్ మిషన్ ఎడిబుల్ ఆయిల్) - పథకం కింద సోయాబీన్ విత్తనాలు ఇచ్చిన రైతుల భూముల్లో సోయా పంటను మండల వ్యవసాయ అధికారి రాజు పరిశీలించి రైతులకు సలహాలు, సూచనలు అందజేశారు. ఈ పథకం కింద డీఎస్సీ 34 రకం సోయాబీన్ విత్తనాలు ఇవ్వడం జరిగిందని, ప్రస్తుతం పంట శాఖియా దశలో ఉందని, రైతులు కలుపు మందులు, పురుగు మందుల తగిన సమాచారాన్ని వ్యవసాయ విస్తీర్ణ అధికారులను అడిగి తెలుసుకుని అవసరం మేరకే మందు పిచికారి చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఏఈవో విశాల్‌గౌడ్, రైతులు పాల్గొన్నారు.

కూతురిని చంపిన తల్లి రిమాండ్

భీమ్‌గల్ రూరల్, జూలై 8 (ఆంధ్రజ్యోతి): భీమ్‌గల్ మండలం గోన్‌గొప్పుల గ్రామంలో మద్యానికి బానిసై కన్నా కూతుర్ని చంపిన తల్లి రమ్యను మంగళవారం అరెస్టు చేసి రిమాండ్ కు తరలించినట్లు భీమ్‌గల్ సీఐ సత్యనారాయణగౌడ్ తెలిపారు. భీమ్‌గల్ ప్రభుత్వ ఆసుపత్రి సమీపంలో పారిపోతున్న రమ్యను ఎస్సైసందీప్ పట్టుకొనగా ఆమెను విచారించగా తనకూతురివల్లనే ఇంట్లో భార్యభర్తలకు గొడవలు జరుగుతున్నాయని భావించి తన ఐదునెలల కూరుతు శివానిని చంపినట్లు అంగీకరించిందని సీఐ తెలిపారు.



ఆచన్‌పల్లిలో వైఎస్సార్ చిత్రపటానికి వేసి నివాళులు అర్పిస్తున్న దృశ్యం



వైఎస్ చిత్రపటానికి పూలమాలలు వేస్తున్న కాంగ్రెస్ నాయకులు



నందిపేటలో వైఎస్ఆర్ జయంతిని నిర్వహిస్తున్న నాయకులు

ఘనంగా వైఎస్ రాజశేఖర్‌రెడ్డి జయంతి

నిజామాబాద్ అర్బన్, జూలై 8 (ఆంధ్రజ్యోతి): దివంగత నాయకుడు, మాజీ ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖర్‌రెడ్డి జయంతి కార్యక్రమాన్ని మంగళవారం జిల్లా కాంగ్రెస్ కార్యాలయంలో నగర కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. రాష్ట్ర ఉర్దూ అకాడమి చైర్మన్ తాహెర్‌బిన్ హుందాన్, నుడా చైర్మన్ కేశవేణు, పీసీసీ ప్రధాన కార్యదర్శి రాంభూపాల్‌లు వైఎస్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా తాహెర్‌బిన్ హుందాన్ మాట్లాడుతూ వైఎస్ఆర్‌కు జిల్లాతో ఎంతో అవినాభావ సంబంధం ఉందని ఆయన గుత్ప, అలీసాగర్ ఎత్తిపోతల పథకాలను నిర్మించి లక్షల ఎకరాలకు సాగునీరు అందించారని అన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు వేణురాజ్, యాదగిరి, సంతోష్, శ్రీనివాస్, వినయ్, ప్రమోద్, స్వామిగౌడ్, సాయిలు, తదితరులు పాల్గొన్నారు.

బోధన్‌రూరల్: బోధన్ పట్టణంలోని ఆచన్‌పల్లి, సాలూర మండల కేంద్రంలోని సాలూర క్యాంప్, సాలంపాడ్ క్యాంప్ తదితర గ్రామాలలో మంగళవారం దివంగత ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖర్ రెడ్డి జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ నాయకులు మాట్లాడుతూ ఇచ్చిన మాట నిలబెట్టుకోవడంలో ఆయనకు ఎవరు సాటి రారని కాంగ్రెస్ పార్టీ నాయకులు పేర్కొన్నారు. ఉమ్మడి రాష్ట్రం ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు ఆయన చేసిన సంక్షేమ పథకాలు, అభివృద్ధిని కొనియాడారు. ఆరోగ్యశ్రీ, ఉచిత విద్యుత్, రైతు రుణమాఫీ చేసిన ఘనత ఆయనదేనన్నారు. నేటి యువత ఆయనను ఆదర్శంగా తీసుకుని రాజకీయాల్లోకి రావాల్సిన అవసరం ఉందన్నారు. ఈ కార్యక్రమంలో రైస్‌మిల్లర్స్ అసోసియేషన్ అధ్యక్షులు సాంబిరెడ్డి, నాయకులు శరత్ రెడ్డి, శ్రీకాంత్ రెడ్డి, రామకృష్ణ రెడ్డి, ధనుంజయ్ రెడ్డి, కొండారెడ్డి, లక్ష్మారెడ్డి, శ్రీనివాస్ రెడ్డి, రవీందర్ రెడ్డి, సుబ్బారెడ్డి, చిన్నారెడ్డి, బలరాంరెడ్డి, ఇంద్రకరణ్, పట్టణ అధ్యక్షులు పాషామొయినోద్దీన్, విష్ణువర్ధన్ రెడ్డిలతో సాలూర మండల అధ్యక్షులు మందర్నా రవి, వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ చీల శంకర్, అల్లె రమేష్, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

వేల్పూర్: వేల్పూర్ మండల కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో మంగళవారం ఉమ్మడి ఏపీ మాజీ ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖర్‌రెడ్డి జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మండల కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన వైఎస్సార్ చిత్ర పటానికి మండల పార్టీ అధ్యక్షుడు గడ్డం నర్సారెడ్డి, పలువురు నాయకులు పూలమాలలు వేసి ఘనంగ నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు రమణ, దామోదర్‌గౌడ్, నరేందర్, రేవం త్‌రెడ్డి, రాము, చరణ్, వివిధ గ్రామ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

మోర్తాడ్:మండల కేంద్రంలోని ప్రజా నిలయంలో మంగళవారం దివంగత ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖర్‌రెడ్డి 76వ జయంతిని కాంగ్రెస్ నాయకులు ఘనంగా జరుపుకున్నారు. వైఎస్సార్ చిత్ర పటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ అధ్యక్షుడు ముత్యాల రాములు, బద్దం రాజశేఖర్‌రెడ్డి, గిర్మాజి గంగాధర్, సంతోష్, బక్కూరి ఆనంద్, మహిపాల్, రమేష్, నవీన్, రవి, గంగాధర్ పాల్గొన్నారు.

కోటగిరి: కోటగిరి మండల కేంద్రంలో మంగళవారం ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి దివంగత నేత వైఎస్ రాజశేఖర్ రెడ్డి జయంతి వేడుకలను కాంగ్రెస్ నాయకులు ఘనంగా నిర్వహించారు. పాత బస్టాండ్ వద్ద వైఎస్సార్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘన నివాళి అర్పించారు. పేద ప్రజల సంక్షేమం కోసం వైఎస్సార్ అహర్నిశలు కృషి చేశారని ఆయన ఆశయ సాధనకు ప్రతి ఒక్కరు కృషి చేయాల్సిన అవసరం ఎంతైన ఉందని కాంగ్రెస్ నాయకులు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు వహీద్ హుస్సేన్, ఆనంద్, భూమయ్య, జమీర్, అయుబ్ హైమద్, జుబేర్, లాయక్ పటేల్, కూచి సాయిబాబా తదితరులు పాల్గొన్నారు.

రుద్రూరు: ప్రజల గుండెల్లో నిలిచిన మహనీయుడు స్వర్గీయ మాజీ ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖర్ రెడ్డి అని బ్లాక్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఇందూరి చంద్రశేఖర్, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు తోట అరుణ్ కుమార్‌లు అన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు షేక్ నిస్సార్, కర్క అశోక్, పత్తి రాము, తోట సంగయ్య, అక్కపల్లి నాగేందర్, డా.రఫీక్, పుర్ఖాన్, పార్టీ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

కమ్మర్‌పల్లి: ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర దివంగత ముఖ్యమంత్రి డాక్టర్ వైఎస్ రాజశేఖర్ రెడ్డి 70వ జయంతిని కమ్మర్‌పల్లి మండల కాంగ్రెస్ ఆధ్వర్యంలో మంగళవారం ఘనంగా నిర్వహించారు. మండల పార్టీ కార్యాలయంలో మండల అధ్యక్షుడు సుంకెటరవి, టీపీసీసీ అధికార ప్రతినిధి వేణుగోపాల్ యాదవ్,మార్కెట్ కమిటీ అధ్యక్షుడు పాలెపునర్సయ్య, ఉపాధ్యక్షుడు సుంకెట బుచ్చన్న వైఎస్ఆర్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. కార్యక్రమంలో పడిగెల ప్రవీన్, బుచ్చిమల్లయ్య, కొమ్ముల రవీందర్, అజ్మత్ హుసేన్ సింగిరెడ్డిశేఖర్, కిషన్‌గౌడ్,గణేష్‌గౌడ్,నిమ్మప్రసాద్, జగదీశ్ శ్రీనివాస్,సాయి,రాజేశ్వర్, లింగారెడ్డి,మారయ్య, నాగరాజు పాల్గొన్నారు.

ముప్కాల్: ముప్కాల్ మండలంలోని కొత్తపల్లి గ్రామంలో కాంగ్రెస్ నాయకుల ఆధ్వర్యంలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి వేఎస్ రాజశేఖర్ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భగా ఆయన చేసిన సంస్కరణలను గుర్తు చేసుకున్నారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటి డైరెక్టర్ చంద రవి, దేవగౌడ్, తదితరులు పాల్గొన్నారు.

నవీపేట: ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి దివంగత వైఎస్ రాజశేఖర్ రెడ్డి జయంతి వేడుకలను మంగళవారం మండల కేంద్రంలో ఘనంగా నిర్వహించారు. స్థానిక రఘుపతి రెడ్డి గార్డెన్స్‌లో జరిగిన కార్యక్రమంలో వైఎస్ రాజశేఖర్ రెడ్డి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో యూత్ కాంగ్రెస్ జిల్లా అధ్యక్షులు విపుల్ గౌడ్, సంజయ్ దత్, కార్తీక్ యాదవ్, అవేజ్ ఖాన్, చిన్నదొడ్డి ప్రవీణ్, భీమర్తి మోహన్, ఈశ్వర్, రియాజ్, ఆసిఫ్ తదితరులు పాల్గొన్నారు.

మెండోర: ఉమ్మడి రాష్ట్ర అభివృద్ధితో పాటు పేదల కోసం అనేక సంక్షేమ పథకాలను ప్రవేశపెట్టి పేదల గుండెల్లో వైఎస్ రాజశేఖర్‌రెడ్డి నిలిచారని డిసిసి జనరల్ సెక్రటరీ సోం రాజేందర్ అన్నారు. మంగళవారం మండల కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో మాజీ ముఖ్యమంత్రి వెస్ రాజశేఖర్ రెడ్డి జయంతిని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాటాడుతూ పేదల కోసం ఫీజ్ రియంబర్స్ మెంట్, ఆరోగ్య శ్రీ, 108, పెన్షన్ పెంపుదల వంటి పథకాలు ప్రవేశపెట్టి పేదలను ఆదుకున్నారని గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో పార్టీ పట్టణ అధ్యక్షుడు గుండోజి రవి, బద్ది ఆసయి కుమార్, కొప్పుల రమేష్, సామ నరేష్, కండెల ముత్యం, బంగ్లా గంగారెడ్డి, పల్లె భాస్కర్, రాజారెడ్డి, దీపి, శంకర్, రాజు, మోహన్, తదితరులు పాల్గొన్నారు.

నంది పేట:మండల కేంద్రంలో మంగళవారం దివాంగత ముఖ్యమంత్రి రాజశేఖర్‌రెడ్డి జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన చిత్రపటానికి నాయకులు పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. రాష్ట్ర అభివృద్ధికి వైఎస్ రాజశేఖర్‌రెడ్డి చేసిన సేవలను కొనియాడారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షుడు మంద మహిపాల్, నాయకులు పిప్పెర సాయిరెడ్డి, ఎర్రం లింగం, కృష్ణాగౌడ్, తదితరులు పాల్గొన్నారు.



మెండోరలో వైఎస్ విగ్రహానికి నివాళులు అర్పిస్తున్న నాయకులు



వేల్పూర్‌లో..

జక్రాన్‌పల్లి: మండలంలోని తొర్లికొండ గ్రామంలో మంగళవారం ఉమ్మడి రాష్ట్ర దివాంగత ముఖ్యమంత్రి డాక్టర్ వైఎస్ రాజశేఖర్‌రెడ్డి జయంతిని కాంగ్రెస్ పార్టీ నాయకులు నిర్వహించారు. అనంతరం వైఎస్ రాజశేఖర్‌రెడ్డి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో ఆర్మూర్ మార్కెట్ కమిటి డైరెక్టర్ కనక రవికుమార్, మండల కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షుడు శ్రీనివాస్‌గౌడ్, కాంగ్రెస్ పార్టీ నాయకులు నల్ల గంగారెడ్డి, సాయిరెడ్డి, రాజేశ్, కైలాస్ రాజు, రాజేశ్వర్, శ్రీను, తదితరులు పాల్గొన్నారు.

డొంకేశ్వర్: ప్రజల గుండెల్లో శాశ్వత స్థానాన్ని పొందిన నేత దివంగత ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖర్‌రెడ్డి అని కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు భూమేష్‌రెడ్డి అన్నారు. డొంకేశ్వర్‌లో మంగళవారం వైఎస్ఆర్ 76వ జయంతి వేడుకలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మారంపల్లి లిఫ్ట్ చైర్మన్ బోజారెడ్డి, యూత్ కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి సుమన్, డిసిసి ఉపాధ్యక్షుడు దేగాం గంగారెడ్డి, భీమ్ నాయక్ సాయన్న, గంగాధర్, నాగరాజు పాల్గొన్నారు.

ఆర్మూర్ రూరల్: ఆలూర్ మండల కేంద్రంలో మంగళవారం దివాంగత మాజీ ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖర్‌రెడ్డి జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు.ఈసందర్భంగా కాంగ్రెస్ నాయకులు వైఎస్ విగ్రహనికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు.ఈకార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు ముక్కెర విజయ్, మల్లారెడ్డి, నీలగిరి శ్రీనివాస్, బార్ల ముత్యం,భాస్కర్, ఉదయ్,రాజు, గంగారెడ్డి పాల్గొన్నారు. ఈకార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయ కుడు వినోద్‌రెడ్డి, సల్లా నర్సారెడ్డి, దేవేందర్‌రెడ్డి, భూమారెడ్డి తదిత రులు పాల్గొన్నారు.

ముప్కాల్: ముప్కాల్ మండలంలోని కొత్తపల్లి గ్రామంలో కాంగ్రెస్ నాయకుల ఆధ్వర్యంలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి వేఎస్ రాజశేఖర్ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటి డైరెక్టర్ చంద రవి, దేవగౌడ్, సురం రాజేందర్, లక్ష్మణ్, రాజు, సాగర్, తదితరులు పాల్గొన్నారు.

వర్నిలో పండ్లు పంపిణీ

వర్ని, జూలై 8 (ఆంధ్రజ్యోతి): దివంగత ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖర్ రెడ్డి జయంతి సందర్భంగా మంగళవారం ప్రభుత్వ ఆసుపత్రిలో కాంగ్రెస్ పార్టీ శ్రేణులు రోగులకు పండ్లు పంపిణీ చేశారు. కిసాన్ కాంగ్రెస్ నియోజకవర్గ ఇన్‌చార్జి శనివారం కిషన్ ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో యూత్ కాంగ్రెస్ మండల ఉపాధ్యక్షుడు తగిలేపల్లి రాములు తదితరులు పాల్గొన్నారు.

నేడు ఏఐటీయూసీ ఆధ్వర్యంలో సార్వత్రిక సమ్మె

కోటగిరి,జూలై8(ఆంధ్రజ్యోతి):కోటగిరి తహసీల్దార్ కార్యాలయం ఎదుట బుధవారం దేశవ్యాప్త సమ్మెలో భాగంగా ఏఐటీయూసీ ఆధ్వర్యంలో సమ్మె నిర్వహిస్తున్నట్లు సీపీఐ మండల కార్యదర్శి విఠల్‌గౌడ్ పేర్కొన్నారు. కోటగిరి మండల కేంద్రంలో మంగళవారం ఆయన విలేకరులతో మాట్లాడారు.కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల కార్మిక వ్యతిరేక విధానాలను నిరసిస్తూ సమ్మెనిర్వహిస్తున్నట్లు ఆయన పేర్కొన్నారు. మండల కేంద్రంలో భారీర్యాలీతో పాటు తహసీల్దార్ కార్యాలయంఎదుట సమ్మెకొనసాగుతుందని,కార్మికసంఘాలు పెద్ద సంఖ్యలో హజరైన సమ్మెను విజయవంతం చేయాలని ఆయన కోరారు.

కేంద్రీయ విద్యాలయ నిర్మాణానికి ఎమ్మెల్యే స్థల పరిశీలన



ఆర్అండ్‌బీ ఖాళీ స్థలాన్ని పరిశీలిస్తున్న ఎమ్మెల్యే

మద్నూర్,జూలై 8 (ఆంధ్రజ్యోతి):మద్నూర్ మండల కేంద్రంలో కేంద్రీయ విద్యాలయాన్ని ఏర్పాటు చేయడానికి గతంలో రెండుసార్లు కేంద్రీయ విద్యాలయం సహాయ కమిషనర్ మంజునాథ్ మండల కేంద్రంలోని పలు భవనాలను, ఖాళీ స్థలాలను పరిశీలించారు. మంగళవారం జుక్కల్ శాసనస భ్యులు తోట లక్ష్మీకాంతరావు సైతం కేంద్రీయ విద్యాలయం ఏర్పాటుకు మం డల కేంద్రంలోని ఆర్ అండ్ బి ఖాళీ స్థలాన్ని పరిశీలించి కేంద్రీయ విద్యాల యం ఏర్పాటుకు కృషి చేస్తానని అన్నారు.ఆయనతో పాటు తహసీల్దార్ ముజీబ్, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ధరాస్ సాయిలు, మాజీ సర్పం చ్ విట్టల్ గురూజీ, సీనియర్ నాయ కులు స్వామి, కాంగ్రెస్ నాయకులు బండి హన్మండ్లు, గోపి, కుషాల్, సం తోష్, అశోక్, తదితరులు పాల్గొన్నారు.

వన మహోత్సవాన్ని విజయవంతం చేయాలి



నాగిరెడ్డిపేట ఐకేపీ కార్యాలయం ఆవరణలో మొక్కలు నాటుతున్న డీఆర్‌డీవో

నాగిరెడ్డిపేట,జూలై8(ఆంధ్రజ్యోతి): ప్రభుత్వం ప్రతిష్టా త్మకంగా చేపట్టిన వన మహోత్సవాన్ని విజయవంతం చేయ డానికి అధికారులతో పాటు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని డీఆర్‌డీవో సురేందర్ కోరారు. ఆయన మంగళవారం వనమహోత్సవం కార్యక్రమంలో భాగంగా స్థానిక ఐకెపి, ఎంపీ డీవో, ఉపాధిహామీ కార్యాలయం ఆవరణలో మొక్కలు నాటారు. జిల్లా వ్యాప్తంగా వనమహోత్సవాన్ని విజయవంతం చేయడానికి ప్రభుత్వ పరంగా అన్ని చర్యలు తీసుకుంటున్నట్టు తెలిపారు.ఈ కార్యక్రమంలో ఎంపీడీవో ప్రభాకర్ చారి,ఐకెపీ ఏపీఎం జగదీష్ కుమార్, ఈజీఎస్ ఏపీవో సాయిలు, అధికారులు పాల్గొన్నారు. ఇదిలా ఉండగా అటవీశాఖ ఆధ్వర్యంలో మంగళ వారం మండలంలోని మాల్తుమ్మెద గ్రామంలో స్థానిక ఎఫ్ఆర్ వో వాసుదేవ్ విద్యార్థులతో కలిసి మొక్కలు నాటారు.ఈకార్యక్రమంలో డిప్యూటీ ఎఫ్ఆర్ వో రవికుమార్ తదితరులు పాల్గొన్నారు.

ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణ పనులను వేగవంతం చేయాలి

నసురుల్లాబాద్,జూలై 8(ఆంధ్రజ్యోతి): రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకం గా చేపట్టిన ఇందిరమ్మ ఇళ్లనిర్మాణ పనులను వేగవంతం చేయాలని హౌసింగ్ ఏఈ నసీమా అన్నారు. మంగళవారం మండలంలోని మిర్జాపూర్‌లో నూతనంగా నిర్మిస్తున్న ఇందిరమ్మ ఇళ్లనిర్మాణ పనులను అధికారులతో కలిసి ఆమె పరిశీలించారు.ఈసందర్భంగా ఆమె మాట్లాడుతూ ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణ పనులు లబ్ధిదారు త్వరగా చేపడితే విడతల వారీగా లబ్ధిదారులకు బిల్లులను అందజేస్తామని ఆమె తెలిపారు. మీర్జాపూర్ గ్రామానికి 40 ఇందిరమ్మ ఇల్లు మంజూరు అయితే, 20 మంది లబ్ధిదారులు మార్కౌట్ ఇవ్వడం జరిగిందని తెలిపారు. ఆమె వెంట గ్రామపంచాయతీ సెక్రెటరీ రవి, మిర్జాపూర్ వెంకట్, లబ్ధిదారులు, గ్రామస్తులు, తదితరులు పాల్గొన్నారు.

సావెల్‌లో ఘనంగా బోనాల పండుగ

మెండోర , జూలై 8 (ఆంధ్రజ్యోతి): మండలంలో సావెల్ గ్రామంలో మండల అరెకటికె సూర్యవంశం సంఘం ఆధ్వర్యంలో సంఘ సభ్యులు బోనాల పండగను ఘనంగా నిర్వహించారు. మంగళవారం అరెకటికే సంఘం సభ్యులు పోచమ్మ తల్లికి బోనాలు సమర్పించారు.ఈ కార్యక్రమంలో అరెకటికె సంఘం సభ్యులు లింబాజీ, పోకలకర్ గణేష్, కిషన్, పోకలకర్ రమేష్, పోకల్‌కర్ విఠల్, ఈశ్వర్, రాము, చందు, తదితరులు పాల్గొన్నారు.

వేల్పూర్‌లో ఘనంగా ఎల్లమ్మ బోనాలు

వేల్పూర్, జూలై 8 (ఆంధ్రజ్యోతి): వేల్పూర్ మండల కేంద్రంలో మంగళవారం గీతా కార్మికుల ఆధ్వర్యంలో ఎల్లమ్మకు ఘనంగా బోనాలు తీశారు. స్థానిక రామాలయం నుండి ఎల్లమ్మ ఆలయం వరకు మహిళలు బోనాలను ఊరేగింపుగా తీసుకెళ్లారు. ఈ సందర్భంగా ప్రధాన రహదారుల గుండా డప్పు వాయిద్యాల మధ్య బోనాలను ఎత్తుకొని ఆలయం వరకు తీసుకెళ్లారు. అనంతరం ఎల్లమ్మకు మహిళలు మంగళహారతులతో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా అన్నదాన కార్యక్రమం నిర్వహించారు.

సీజనల్ వ్యాధులు ప్రబలకుండా చర్యలు చేపట్టాలి

భీమ్‌గల్ రూరల్ , జూలై 8 (ఆంధ్రజ్యోతి): వర్షాకాలంలో వచ్చే సీజనల్ వ్యాధుల బారిన పడకుండా ప్రజలకు అవగాహన కల్పించాలని. జిల్లా పంచాయతీ అధికారి శ్రీనివాస్‌రావు అధికారులకు సూచించారు. ఆయన మంగళవారం మండలంలోని పురానిపేట్, తాళ్ళకుంట తండాలో పర్యటించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మండలంలోని అన్ని గ్రామాల్లో పారిశుధ్యద పనులను ముమ్మరంగా చేపట్టాలని, దోమల నివారణకు చర్యలు తీసుకోవాలని, సీజనల్ వ్యాధులు ప్రబలకుండా చర్యలు తీసుకోవాలని గ్రామపంచాయతీ కార్యదర్శులకు సూచించారు. ఆయన వెంట ఎంపీడీవో గంగుల సంతోష్‌కుమార్ , ఎంపీఓ శివ చరణ్, ప్రభుత్వ వైద్యాధికారి అజయ్ పవార్, పురానిపేట్ పంచాయతీ కార్యదర్శి జితేందర్; మిషన్ భగీరథ ఏఈ అమూల్య, ఎపీవో నర్సయ్య, తదితరులు పాల్గొన్నారు.

ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణాల మంజూరు పత్రాల పంపిణీ

నందిపేట,జూలై 8(ఆంధ్రజ్యోతి): నందిపేట మండలం గ్రామంలో ఆర్మూర్ నియోజకవర్గ ఇన్‌చార్జి వినయ్‌రెడ్డి సహకారంతో గ్రామానికి మంజూరైన ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారులకు ఏఎంసీ డైరెక్టర్ పెంట ఇంద్రుడు మంగళవారం మంజూరు పత్రాలను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఇందిరమ్మ కమిటి సభ్యులు చిరంజీవి, గౌతం, లక్ష్మీ, రజిని పాల్గొన్నారు.

రైతులకు విశిష్ట గుర్తింపు సంఖ్య నమోదు

మోర్తాడ్, జూలై 8 (ఆంధ్రజ్యోతి): మండల కేంద్రంలోని వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో కేంద్ర ప్రభుత్వ పథకాల అమలులో కీలకమైన ప్రత్యేక రైతు విశిష్ఠ గుర్తింపు సంఖ్యకు సంబంధించిన నమోదు ప్రక్రియ ఏవో హరీష్ ప్రారంభించారు. మండలంలోని మొత్తం రైతులు 8536 ఉండగా ఇప్పటి వరకు 4257 నమోదు చేసుకున్నారని మిగిలిన రైతులు కూడా తప్పనిసరిగా నమోదు చేసుకోవాలని ఏవో అన్నారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ విస్తీర్ణ అధికారులు శ్రీలత, లక్‌పతి పాల్గొన్నారు.

ప్రతీ ఒక్కరు ట్రాఫిక్ నిబంధనలు పాటించాలి: ఏసీపీ

రెంజల్,జూలై8(ఆంధ్రజ్యోతి): ప్రతి వాహనదారుడు ట్రాఫిక్ నియమ, నిబంధనలను పాటించాలని బోధన్ ఏసీపీ శ్రీనివాస్ అన్నారు. మంగళవారం మండలంలోని తాడ్‌బిలోలి గ్రామంలో వాహనదారులకు ప్రజలకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి వాహనదారుడు వాహన ధ్రువీకరణ పత్రాలతో పాటు సరైన పత్రాలు ఉండాలని ద్విచక్ర వాహనదారులు హెల్మెట్ తప్పనిసరిగా ధరించాలని, మద్యం సేవించి వాహనాలు నడపరాదని అన్నారు. ట్రాఫిక్ నిబంధనలను పాటించి వాహనాలను నడపాలని అన్నారు.ప్రతీఒక్కరు నియమ నిబంధనలను పాటించి వాహనాలు నడిపిప్పుడు అందరు క్షేమంగా ఉంటారన్నారు. ట్రాఫిక్ నిబంధనలు పాటిస్తే ఎటువంటి అపరాధ రుసుములు చెల్లించాల్సిన అవసరం లేదన్నారు.ఆయన వెంట ఎస్ఐ చంద్రమోహన్, అంబేద్కర్ నగర్ పంచాయతీ కార్యదర్శి సునీల్, ఖుద్దుస్, అబ్బన్న, గన్నీ, సద్దామ్, హైదర్ తదితరులు పాల్గొన్నారు.

శాంతిభద్రతల పరిరక్షణనే పోలీసుల ధ్యేయం

బోధన్‌రూరల్,జూలై8(ఆంధ్రజ్యోతి): రానున్న స్థానిక సంస్థల ఎన్నికలు, రానున్న పండుగలు దృష్టిలో ఉంచుకుని సీపీ సాయి చైతన్య ఆదేశాల మేరకు బోధన్ ఉమ్మడి మండలంలోని 37గ్రామాలకు విలేజ్ పోలీస్ ఆఫీసర్‌లను నియమించడం జరిగిందని బోధన్ రూరల్ సీఐ విజయ్ బాబు పేర్కొన్నారు. మంగళవారం ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ బోధన్, సాలూర మండలాల్లోని ఆయా గ్రామాలలో నియమించిన పోలీసుల పేర్లు, ఫోన్ నెంబర్ల జాబితాను విడుదల చేశారు. ఈ కార్యక్రమంలో బోధన్ రూరల్ ఎస్ఐ మచ్చేందర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

విలేజ్ పోలీసు అధికారుల నియామకం

నవీపేట,జూలై8(ఆంధ్రజ్యోతి): నవీపేట పోలీస్ స్టేషన్ పరిధిలో విలేజ్ పోలీస్ అధికారులను నియమించడం జరిగిందని ఎస్ఐ వినయ్ తెలిపారు. ప్రతి కానిస్టేబుల్‌కు ఒక గ్రామం లేదా రెండు గ్రామాలను కలిపి బాధ్యతలు ఇవ్వడం జరిగిందని దీనికి సంబంధించిన పోలీస్ కానిస్టేబుల్, ఎస్‌హెచ్‌వో, సీఐల ఫోన్ నెంబర్‌లను సైతం ఆయా గ్రామాల కూడలిల వద్ద గోడలపై రాయించడం జరిగిందని ఆయన పేర్కొన్నారు.

సమ్మె నోటీస్ అందజేసిన సీఐటీయూ నాయకులు

ఆర్మూర్ రూరల్ , జూలై 8 (ఆంధ్రజ్యోతి): నేడు చేపట్టనున్న సార్వత్రిక సమ్మెను జయప్రదం చేయాలని సీఐటీయ నాయకుడు కుతాడి ఎల్లయ్య, సూర్యశివాజీ కోరారు. మంగళవారం ఎంపీడీవో, ఎంఈవో, మున్సిపల్ కార్యాలయాల్లో సమ్మెనోటీస్‌ను అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సార్వత్రిక సమ్మెను విజయవంతం చేయాలని కోరారు.

సమ్మెకు కిసాన్ సంయుక్త మోర్చ మద్దతు

ఈనెల 9న నిర్వహించనున్న సార్వత్రిక సమ్మెకు కిసాన్ సంయుక్త మోర్చ పూర్తి మద్దతు ప్రకటిస్తుందని నాయకులు దేవరాం, పల్లపు వెంకటేష్, జక్కం శేఖర్, యు. రాజన్న తెలిపారు.

జక్రాన్‌పల్లిలో బీఎల్‌వో లకు శిక్షణ

జక్రాన్‌పల్లి,జూలై 8 (ఆంధ్రజ్యోతి):జక్రాన్‌పల్లి మండల కేంద్రంలోని మండల పరిషత్ కార్యాలయంలో మంగళవారం బీఎల్‌వో లకు శిక్షణ కార్య క్రమం నిర్వహించారు.ఈశిక్షణ కార్యక్రమంలో నిజామాబాద్ ఆర్డీవో రాజేం దర్ పాల్గొన్నారు. బీఎల్‌వో లకు రానున్న స్థానిక సంస్థల ఎన్నికలు, వారి విధులు, ఓటర్ల జాబితాపై అవగాహన కల్పిస్తు శిక్షణ ఇచ్చారు. ఈ కార్యక్ర మంలో ఎంపీడీవో సతీష్‌కుమార్, తహసీల్దార్ కిరణ్మయి, ఆర్ఐ పాల్గొన్నారు.

హరితహారంలో ఈత మొక్కలు

ముప్కాల్,జూలై 8 (ఆంధ్రజ్యోతి):మండలంలోని నల్లూర్ గ్రామంలో గీత కార్మికుల అభివృద్ధి కార్యక్రమం కొరకు హరితహార కార్యక్రమంలో భాగంగా మొక్కలు నాటిన ఎక్సైజ్ సీఐ రంజీత్ రావు మొక్కలు నాటారు. ఈ కార్యక్రమంలో కానిస్టేబుల్లు శ్రీనివాస్, సాయిలు, శ్రీలత, ఫీల్డ్ అసిస్టెంట్ భూమేశ్వర్, సెక్రటరీ విఘ్నేష్, తదితరులు పాల్గొన్నారు.



పీసరగుట్ట తండాలో వనదేవతలకు నైవేద్యం సమర్పిస్తున్న గిరిజనులు

తండాల్లో ఘనంగా సీత్లా పండుగ

సిరికొండ, జూలై 8 (ఆంధ్రజ్యోతి): మండలంలోని పలు గిరిజన తండాల్లో సంప్రదాయబద్ధంగా సీత్లా పండుగను ఘనంగా జరుపుకొన్నారు. ఏటా జూలైలో తొలి ఏకాదశి తర్వాత తండాల్లో గిరిజనులు సీత్లా (వనభోజనాలు) పండగను జరుపుకుంటారు. ఏడుగురు వనదేవతలకు మొక్కులు చెల్లిస్తారు. మంగళవారం ఉదయం తండా పెద్దలు నైవేద్యాన్ని తయారు చేసుకుని పిల్లాపాపలతో సమీపాన గల అడవిలో ఏర్పాటు చేసుకున్న వనదేవతలకు సమర్పించారు. సమృద్ధిగా వర్షాలు కురిసి పాడి పంటలు బాగుండాలని, ప్రతి ఒక్కరూ ఆరోగ్యంగా ఉండాలని ఈ సందర్భంగా గిరిజనులు వేడుకున్నారు.



సర్పంచ్ తండాలో వనదేవతలకు నైవేద్యం సమర్పించి మొక్కుతున్న గిరిజన మహిళలు



● నల్లగుట్ట తండాలో..

జక్రాన్‌పల్లి , జూలై 8 (ఆంధ్రజ్యోతి): మండలంలోని నల్లగుట్ల తండాలో మంగళవారం సీత్లా పండుగను ఘనంగా జరుపుకున్నారు. గ్రామస్థులు ఊరేగింపుగా జగదాంబ ఆలయానికి చేరుకుని నైవేద్యాలు సమర్పించి మొక్కులు తీర్చుకున్నారు. అనంతరం వనభోజనాలకు వెళ్లారు.

ఐదు తరగతులకు ఒకే గది

● సమస్యల వలయంలో ప్రభుత్వ పాఠశాలలు ● ఇబ్బంది పడుతున్న విద్యార్థులు ● పట్టించుకోని అధికారులు

ఇందల్వాయి, జూలై 8 (ఆంధ్రజ్యోతి): రాష్ట్ర ప్రభుత్వం పాఠశాలల అభివృద్ధి కోసం మన ఊరు మన బడి, అమ్మ ఆదర్శ పాఠశాలల కింద కోట్లు ఖర్చు పెట్టినా.. పాఠశాలలు మాత్రం అభివృద్ధికి ఆమడ దూరంలో ఉన్నాయి. కొన్ని పాఠశాలల్లో కాంట్రాక్టర్లు సగం పనులు చేసి ఎత్తేస్తే మరికొన్ని పాఠశాలల్లో ఎక్కడ పరిస్థితి అలాగే దర్శనమిస్తున్నాయి. దీంతో ప్రభుత్వ పాఠశాలల్లో చదువుతున్న విద్యార్థులకు ఇబ్బందులు తప్పడం లేదు. కనీస వసతులు లేకపోవడంతో ప్రభుత్వ పాఠశాలల్లో చదవడానికి విద్యార్థులు ఆసక్తి చూపడం లేదు. మండలంలోని పలు పాఠశాలలు వంట గదులు లేక ఇబ్బందులు పడుతుంటే మరికొన్ని పాఠశాలల్లో కంపౌండ్ వాల్ లేకపోవడం, తరగతి గదులు లీకేజీలు కావడం, చిన్నపాటి వర్షానికే స్లాబ్ పైకప్పు ఊర్వడం, వర్షపునీరు తరగతి గదిలోకి రావడం, మరికొన్ని పాఠశాలలు శిథిలావస్థలో భవనాలు ఉండటంతో విద్యార్థులు చదవలేక నానా ఇబ్బందులు పడుతున్నారు.









ప్రభుత్వ పాఠశాల భవనాలు ఇలా..

నల్లవెల్లి కాంప్లెక్స్ పరిధిలో..

నల్లవెల్లి కాంప్లెక్స్ పరిధిలో నల్లవెల్లి గ్రామంలో హరిజనవాడ ప్రాథమిక పాఠశాల ఉంది. ఆ పాఠశాలలో 1 నుంచి 5 తరగతులను ఒకే గదిలో నిర్వహిస్తున్నారు. 5 తరగతులను ఒకే గదిలో నిర్వహించడం పట్ల ఇబ్బందులు ఉన్నాయని విద్యార్థులకు గదులు లేక విద్యార్థుల సంఖ్య పెరగడం లేదని విద్యార్థుల తల్లిదండ్రులు వాపోతున్నారు. ప్రహరీ నిర్మాణం చేపట్టాల్సిన ఉండగా వంట గదికి సైతం మరమ్మతులు చేయాల్సిన అవసరం ఉందన్నారు. స్టేషన్ తండా ప్రాథమిక పాఠశాలలో 1 నుంచి 5 తరగతుల వరకు ఒకేగదిలో విద్యాబోధన చేస్తున్నారు. ఒకే ఇరుకు గదిలో ఐదు తరగతులు నిర్వహించడం కష్టంగా ఉందని గతంలో ఉన్న స్కూల్ భవనం కూలిపోయి సంవత్సరాలు గడుస్తున్నా మరమ్మతులు చేపట్టేవారు లేకుండాపోయారని గ్రామస్థులు వాపోతున్నారు. ప్రస్తుతం ఉన్న స్కూల్ భవనం పైకప్పు రంధ్రాలు పడి వర్షపునీరు గదిలోకి వస్తుందని దాని వల్ల విద్యార్థులకు ఆటంకం కలుగుతుందని విద్యార్థుల తల్లిదండ్రులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. మధ్యాహ్న భోజనం చేయడానికి వంటగది లేక ప్రైవేటు వ్యక్తుల వద్ద వంట చేసి భోజనాన్ని ఏర్పాటు చేస్తున్నారు. గతంలో కలెక్టర్, ఉన్నతాధికారులకు విన్నవించినా ఫలితం లేదన్నారు.

ఎల్లారెడ్డిపల్లి కాంప్లెక్స్‌లో..

ఎల్లారెడ్డిపల్లి కాంప్లెక్స్ పరిధిలో కేకేతండాలో వంట గదికి మరమ్మతులు చేయాల్సి ఉండగా ఎవరూ పట్టించుకోవడం లేదు. అక్కడ సైతం ఒకే గదిలో ఐదు తరగతులను నిర్వహిస్తున్నారు. గుట్టకింది తాండా పాఠశాలలో వంట గదిలేక మధ్యాహ్న భోజన సిబ్బంది వర్షాకాలం వంట చేయడానికి నానా అవస్థలు పడుతున్నారు. రాష్ట్ర ప్రభుత్వం విద్యావ్యవస్థను మెరుగు పర్చడానికి కోట్లు ఖర్చు పెడుతున్నా పాఠశాలల అభివృద్ధి అంతంత మాత్రంగానే ఉన్నాయని ప్రభుత్వ పాఠశాలల్లో మెరుగైన వసతులు కల్పించి విద్యార్థుల భవిష్యత్తుకు బంగారు బాట వేయాల్సిన అవసరం ఎంతైనా ఉంది. ప్రభుత్వ పాఠశాలల్లో కనీస వసతులు తాగునీరు, పరిశుభ్రత, విద్యుత్, భవనాల మరమ్మతులు చేపట్టాలని ఆయా గ్రామాల ప్రజలు కోరుతున్నారు.

వంటగది లేక ఇబ్బందులు..

: జగత్‌సింగ్, స్టేషన్ తండా



స్టేషన్ తండా ప్రాథమిక పాఠశాలలో వంటగది లేక ఇబ్బందులు పడుతున్నారు. వర్షాకాలంలో ఎక్కడ వంట చేయాలో తెలియడం లేదు. విద్యార్థులకు ఒకే గది ఉండటం స్లాబ్ పైకప్పు రంధ్రాలు పడటంతో వర్షపునీరు గదిలోకి వస్తున్నాయి. అధికారులు స్పందించి సమస్యలు తీర్చాలి.

అదనపు గదులు నిర్మించాలి..

: పల్లె సాయిలు, నల్లవెల్లి



నల్లవెల్లి హరిజనవాడ ప్రాథమిక పాఠశాలలో ప్రహరిగోడ విద్యార్థులు ఇబ్బందులు పడుతున్నారు. క్రిమి కీటకాలు, విషసర్పాలు పాఠశాల గదిలోకి వస్తున్నాయి. ఐదు తరగ తులకు ఒకే గది ఉండటంతో విద్యార్థుల సంఖ్య పెరగ డం లేదు. అధికారులు స్పందించి అదనపు తరగతి గదులు, ప్రహరీ నిర్మాణానికి నిధులు మంజూరు చేయాలి.





ముళ్లపొదలు, చెత్తాచెదారంతో నిండిపోయిన అడ్లూర్ ఊర చెరువు కాలువ ఇలా..

అధ్వానంగా ఊర చెరువు కాలువ

● ఏళ్లుగా నిండిపోయిన పూడిక ● పట్టించుకోని అధికారులు

కామారెడ్డి రూరల్, జూలై 8: కామారెడ్డి మున్సిపల్ పరిధిలోని అడ్లూర్ ఊర చెరువు నుంచి బయన్న చెరువు కాలువలో ఉన్న పుడిక, చెత్త చెదారం తీయకపోవడతో ఆ ప్రాంతమంత చిత్తడిగా మారింది. ప్రతి ఏడాది వర్షకాలంలో ఈ కాలువ ద్వారా వర్షపు నీరు బయన్న చెరువుకు పారుతోంది. ఈ కాలువలో పుడిక చేరడంతో ఆ నీరంత రోడ్డు పై పారి ఆ పరిసర ఇళ్ల ముందు చేరి మడుగులు కడుతోంది. దీంతో దోమలు, ఈగలు, ఇతర కీటకాలు చేరి వ్యాధుల బారిన పడుతున్నామని ప్రజలు ఆరోపిస్తున్నారు. బయన్న చెరువు కింద 40 ఎకరాల వరకు ఆయకట్టు ఉంది. సుమారు 15 ఎకరాల వరకు విస్తీర్ణంలో బయన్న చెరువు ఉంది. ఊర చెరువు నిండిన తర్వాత ఆ చెరువు సుమారు కిలో మీటర్ న్నర ప్రధాన కాలువ బయన్న చెరువు వరకు ఉంటుంది. ఈ కాలువ ద్వారానే బయన్న చెరువు నిండుతూ వస్తోంది. అయితే కాలువకు ఏళ్ల తరబడి మరమతులు చేయకపోవడంతో అధ్వానంగా మారింది. వర్షపు నీరు, మురికి నీరు కాలువలోకి వచ్చి మట్టి, చెత్త చెదారంతో నిడిపోయి అధ్వానంగా తయారైంది. అదే విధంగా కాలువ పోడున ముళ్లపొదలు, పిచ్చి మొక్కలు ఏపుగా పెరగడంతో నీళ్లు పారలేని పరిస్థితి ఎదురవుతుంది. ఎండ్ల తరబడి పూడికతో నిండిపోయిన పట్టింపు కరువైందని గ్రామ ప్రజలు, రైతులు పేర్కొంటున్నారు. కాలువ మరమతులు చేయాలని గతంలో సంబంధిత శాఖ అధికారుల దృష్టికి తీసుకుపోయిన పట్టించుకోవడం లేదని మండిపడుతున్నారు. ఈ చెరువు ద్వారా స్థానిక గ్రామంలో భూగర్భ జలాలు పెరగడంతో పాటు ఆయకట్టుకు సాగునీరు అందిస్తుంది. పాడి పశువులకు చెరువు ఎంతగానో ఉపయోగపడుతుంది. అలాంటి చెరువును సంబంధిత శాఖ అధికారులు పట్టించుకోకపోవడంతో ప్రజలు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు.

కాలువలోని ముళ్లపొదలను తొలగించాలి..

: కల్లూరి శంకర్, రైతు, అడ్లూర్



ఊర చెరువు నుంచి బయన్న చెరువుకు నీళ్లపోయే కాలువలో పెరిగిపోయిన ముళ్ల పొదలు, చెత్తాచెదారాన్ని తొలగించాలి. దీంతో చెరువుల్లో నీరు నిలువ ఉండి భూగర్భ జలాలు పెరుగుతాయి. కాలువలో మట్టి, చెత్త చెదారంతో నిండి ఉండడంతో వర్షపు నీరంతా వృథాగా పోతుంది. వెంటనే అధికారులు స్పందించి చర్యలు తీసుకోవాలి.



బోధన్ సబ్ కలెక్టర్ కార్యాలయ ఆస్తుల జప్తునకు కోర్టు ఆదేశాలు జారీ

● పరిహారం చెల్లించేందుకు చర్యలు

● బోధన్ సబ్ కలెక్టర్ వికాస్ మహతో



మాట్లాడుతున్న బోధన్ సబ్ కలెక్టర్

బోధన్‌రూరల్, జూలై 8 (ఆంధ్రజ్యోతి): జిల్లా వర్ని మండలం లక్ష్మిసాగర్ ప్రాజెక్టు భూ నిర్వాసితులకు పరిహారం చెల్లింపులో అధికారుల నిర్లక్ష్యంపై బోధన్ కోర్టు ఆగ్రహం వ్యక్తం చేసింది. ఈ మేరకు సబ్ కలెక్టర్ కార్యాలయ ఆస్తులను జప్తు చేసేందుకు ఆదేశాలు జారీ చేసింది. లక్ష్మిసాగర్ ప్రాజెక్టు భూ నిర్వాసితులు తమకు నష్టపరిహారం చెల్లించాలంటూ కోర్టును ఆశ్రయించారు. హైకోర్టుకు సైతం వెళ్లగా హైకోర్టు నుంచి బోధన్ కోర్టుకు పలు సూచనలు జారీ చేసింది. ఈ మేరకు పరిహారం చెల్లించలేని పక్షంలో ఆస్తులు జప్తు చేయాలంటూ బోధన్ సీనియర్ సివిల్ జడ్జి ఆదేశాలు జారీ చేశారు. ఈ నెల 12వ తేదీన మరోసారి నోటీసులు జారీ చేస్తామని ఉత్తర్వులు వెలువరించింది. ఈ మేరకు బోధన్ సబ్ కలెక్టర్ వికాస్ మహతో స్పందించారు. గతంలో పరిహారం చెల్లింపులో కొంతమేర సమస్యలు ఉన్న మాట వాస్తమేనన్నారు. భూ నిర్వాసితులకు పరిహారం చెల్లించే విషయమై కలెక్టర్‌కు ప్రతిపాదనలు పంపామన్నారు. కలెక్టరేట్ నుంచి సీసీఎల్‌కు ప్రతిపాదనలు వెళ్లాయన్నారు. ప్రభుత్వ ఉన్నతాధికారుల వద్ద ఫైల్ పెండింగ్‌లో ఉందన్నారు. ప్రభుత్వం పరిహారం విడుదల చేయగానే రైతులకు పంపిణీ చేస్తామన్నారు. పరిహారం విషయంలో రైతులు ఎలాంటి ఆందోళన చెందాల్సిన అవసరం లేదన్నారు.



పాలను అమ్మేందుకు గాడిదను వాహనంలో తీసుకెళ్తున్న దృశ్యం

గాడిద పాలు.. మహా ఖరీదు

● 'జండూ బామ్' సీసా పాలు

రూ.60 నుంచి రూ.100 వరకు విక్రయాలు

పెద్ద కొడప్‌గల్, జూలై 8(ఆంధ్రజ్యోతి): 'గంగిగోవు పాలు గరిటడైన చాలు.. కడివెడైన నేమి ఖరము పాలు' అంటూ వేమన తన శతకంలో ప్రస్తావించారు. అంటే గోవు పాలు గరిటెడైన చాలు గాడిద పాలు కడివెడెందుకని అర్థం. అయితే నేటి రోజుల్లో గాడిద పాలకు డిమాండ్ పెరగడంతో వాటి పోషకులు గాడిద పాలను జండూ బామ్ సీసా పాలను 60 రూపాయల నుంచి 100 రూపాయల వరకు విక్రయిస్తున్నారు. వర్షకాలం ప్రారంభంలో చిన్న పిల్లలకు వివిధ రకాల అనారోగ్య సమస్యలు వస్తాయి. దీంతో గ్రామీణ ప్రాంతాలల్లో చిన్నారులకు దగ్గు, పక్క సెలుపులు రాకుండా ఉండేందుకు గాను గాడిద పాలను తాగిస్తారు. గాడిద పాలలో ఉండే పోషకాలు దగ్గు, పక్కసెలుపులు రాకుండ నివారిస్తాయని నమ్మకంతో గ్రామీణులు ఈ పాలను చిన్నారులకు తాగిస్తారు. గతంలో గాడిద పాలకు డిమాండ్ అంతంత మాత్రంగానే ఉండేది. అయితే నేడు గాడిద సంఖ్య తగ్గడంతో వాటి పాలకు డిమాండ్ ఏర్పడింది. దీంతో వాటి పోషకులు పాలను అమ్మి సొమ్ముచేసుకుంటున్నారు. గతంలో ఉదయాన్నే తమకున్న గాడిదతో ఆయా గ్రామాలకు కాలినడకన వచ్చి పాలను విక్రయించుకునే వాటి పోషకులు నేడు మరింత సంపాదన కోసం, తొందరగా ఇతర గ్రామాలలో పాలు అమ్ముకోవాలనే ఉద్దేశ్యంతో గాడిద పాలు ఒక ఊర్లో విక్రయించే మరొక ఊరికి వాహనంలో గాడిదను తరలిస్తున్నారు. దీంతో వ్యాపారంలో గాడిదల పోషకులు కొత్త మార్గాలను అన్వేషిస్తున్నారని పలువురు చర్చించుకుంటున్నారు.

ప్రశ్నార్థకంగా అడవుల సంరక్షణ!

» ఆక్రమణకు గురవుతున్న అటవీ భూములు

» పట్టించుకోని సంబంధిత అధికారులు



రత్నాపూర్ అటవీప్రాంతంలో నరికివేసిన చెట్లు



ఎల్లారెడ్డి రూరల్, జూలై 8(ఆంధ్రజ్యోతి): మానవునితో పాటు భూమిపై సకల జీవరాశి మనుగడకు అడవులే ఆధారం. అడవులు జీవ వైవిధ్యానికి దోహద పడతాయి. అడవులను కాపాడకపోతే జీవవైవిధ్యానికి విఘాతం కలుగుతుంది. అంతటి విశిష్టత కలిగిన అడవుల సంరక్షణ ప్రశ్నార్థకంగా మారుతోంది. ఎల్లా రెడ్డి మండల పరిధిలోని పలు గ్రామాల్లో ఇటీవల అటవీ భూములు ఆక్రమణకు గురవుతున్నాయని తెలుస్తోంది. అనేకమంది కబ్జాలకు పాల్పడుతూ అటవీ భూములను ఆక్రమిస్తున్నట్లు ప్రచారం జరుగుతోంది. విటికి సంబంధించిన అనేక ఆరోపణలు వినిపిస్తున్నా యి. ఈ నేపథ్యంలో ఎల్లారెడ్డి మండల ఎఫ్‌ఆర్వో ఇటీ వల సస్పెండ్ అయిన విషయం తెలిసిందే. కళ్యాణి అటవీ పరిధిలోని రత్నాపూర్ శివారులో ఆక్రమణకు గురైనా అటవీ భూమిని గుర్తించి ఇటీవల స్వాధీనం చేసుకున్న విషయం తెలిసిందే. అంతే కాక మరికొంత అటవీభూమి చదును చేసి ఆక్రమణకు పాల్పడినట్లు ఆరోపణలు వ్యక్తమవుతున్నాయి. దానికి సంబంధించిన ఇంకా సమాచారం తెలియాల్సి ఉంది. లక్మాపూర్‌లో ఓ ఇంటి నిర్మాణం వివాదాస్పదంగా మారినట్లు వార్తలు వెలువడ్డాయి. ఇలా వరుస ఘటనలు జరిగిన ఎల్లారెడ్డి అటవీశాఖలో కొందరు అప్రమత్తంగా విధులు నిర్వహించడం లేదని విమర్శలు వ్యక్తమవుతున్నాయి. ఎవరైనా నిర్లక్ష్యంగా వ్యవహరిస్తే తగిన చర్యలు తీసుకోవాలి. అడవుల సంరక్షణ అందరి బాధ్యతగా భావించాలి. నేటి మనిషి విజ్ఞానంతో ఆలోచించి కుండా తనతో పాటు జీవరాశులను రక్షించే అడవులను సైతం విచక్షణను కోల్పోయి నాశనం చేస్తున్నాడు. అనేక జీవులకు రక్షణగా ఉండే అడవులను చిన్నభిన్నం చేస్తూ తన మనుగడను ప్రశ్నార్థకం చేసుకుంటున్నాడు. మనకు ఆహారం, ఔషధాలు, స్వచ్ఛమైన ప్రాణవాయువును ఇచ్చే అడవులను నరికి వినాశనానికి కారణం అవుతున్నాడు. అడవుల పరిరక్షణకు ప్రభు త్వం ఎన్ని కోట్ల రూపాలయల ధనాన్ని వెచ్చించిన కాపాడేవారు లేకుంటే వ్యర్థమే అవుతుంది. విచ్చలవిడిగా అడవులను నరుకుతే ఆహార ఉత్పత్తులు తగ్గిపోతాయి. అటవీ జంతువులు ఇళ్లలోకివస్తాయి. పక్షులు అంతరిస్తాయి. వర్షాపాతం తగ్గి కరువు ఏర్పడుతోంది. భూగర్భజలాలు తగ్గిపోతాయి. భూసారం దెబ్బతింటుంది. ఆక్సిజన్ తగ్గిపోయి కార్బడయాక్సైడ్ పెరుగుతుంది. పెరుగుతున్న జనాభాకు అనుగుణంగా అటవీశాఖ అడవుల పెంపకం ,ఏపట్టి పరిరక్షించాలి. అటవీ సంరక్షణలో విఫలమైన ఎల్లారెడ్డి ఎఫ్‌ఆర్వోను ఇటీవల సస్పెండ్ చేస్తూ ఉత్తర్వులు జారీ చేసిన కొంతమంది ఉద్యోగులు విధుల పట్ల సక్రమంగా వ్యవహరించడం లేదని గుసగుసలు వినిపిస్తున్నాయి. అటవీ సంరక్షణలో నిర్లక్ష్యంగా ఉంటే ఎంతటి వారైనా సహించేది లేదని ప్రభుత్వం తేల్చిచెప్పింది. అడవిలో ఎలాంటి అనుమతులు లేకుండా చెట్లు నరకడం గానీ , మొరం, మట్టి తవ్వి తీసుకు పోవడం గాని, వన్యప్రాణులను వేటాడటం చట్టరీత్యా నేరం. అలాంటివారు పట్టుబడితే అటవీ సంరక్షణ చట్టం కింద కేసులు నమోదు చేయాలి. రేంజ్ పరిధిలోని ప్రజలకు అటవీశాఖ ఆధ్వర్యంలో అవగాహన సదస్సులు నిర్వహించి అడవుల సంరక్షణపై అవగాహన కల్పించాలి. సహజ సంపదను కాపాడాలి. అటవీ చట్టం, పర్యావరణ చట్టాలను కచ్చితంగా అమలు చేయాలి. అడవులను సంరక్షించి జీవవైవిధ్యాన్ని పెంపొందించాలని పర్యావరణ ప్రేమికులు కోరుతున్నారు. వృక్షో రక్షతి రక్షిత: వృక్షాలను మనం కాపాడితే అవి మనల్ని కాపాడతాయన్న విషయాన్ని ఎవరు మరువవద్దు.

ఇంటి పరిసరాలను శుభ్రంగా ఉంచుకోవాలి


భిక్కనూరులో నిల్వ ఉన్న నీటిని పారబోస్తున్న దృశ్యం

భిక్కనూరు, జూలై 8(ఆంధ్రజ్యోతి): ప్రతి ఒక్కరూ ఇంటి పరిసరాలను ఎల్లప్పుడు శుభ్రంగా ఉంచుకోవాలని భిక్కనూరు మండల వైద్యాధికారిణి యేమిమా అన్నారు. మంగళవారం ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ఆధ్వర్యంలో మండలంలోని ఆయా గ్రామాల్లో డ్రై డే కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా మండల కేంద్రంతో పాటుగా మండలంలోని అన్ని గ్రామాల్లో వైద్య సిబ్బంది, ఆశాలు, అంగన్‌వాడీ సిబ్బంది ఇంటింటికీ తిరుగుతూ కుండీలు, కొంబరి బొండాలు, గుంతల్లో, తదితర వాటిల్లో నిల్వ ఉన్న నీటిని తొలగించారు. ఈ మేరకు వైద్యాధికారిణీ మాట్లాడుతూ వర్షాకాలం నేపథ్యంలో ఇంటి పరిసరాల్లో నీరు నిల్వ ఉండకుండా చూసుకోవాలని, లేనియెడల దోమలు ఆవాసాలుగా చేసుకుని విజృంభించే అవకాశం ఉందన్నారు. ఈ కార్యక్రమంలో వైద్యురాలు దివ్య, హెచ్‌ఈవో వెంకటరమణ, వైద్య సిబ్బంది, ఆశాలు, అంగన్‌వాడీ సిబ్బంది పాల్గొన్నారు.

రోడ్డు నియమాలను ప్రతి ఒక్కరూ పాటించాలి

సదాశివనగర్, జూలై 8(ఆంధ్రజ్యోతి): ప్రతీ వాహనదారుడు రోడ్డు నియమాలను తప్పకుండా పాటించాలని ఎస్సై పుష్పరాజ్ అన్నారు. మంగళవారం జాతీయ రహదారి మల్లుపేట్ శివారులో వాహనాల తనిఖీ నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్సై మాట్లాడుతూ వాహనాలకు సంబంధించిన ధ్రువపత్రాలను వాహనంతో పాటుగా ఉంచుకోవాలని, రోడ్డు ప్రమాద నివారణకు ద్విచక్ర వాహనదారుడు తప్పకుండా హెల్మెట్ ధరించాలన్నారు. ఈ కార్యక్రమంలో ఏఎస్సై జగదీష్, సిబ్బంది పాల్గొన్నారు.


విద్యార్థులతో కలిసి భోజనం చేస్తున్న ప్రత్యేక అధికారి

విద్యార్థులకు నాణ్యమైన భోజనం అందించాలి

దోమకకొండ, జూలై 8(ఆంధ్రజ్యోతి): విద్యార్థులకు నాణ్యమైన భోజనం అందించాలని మండల ప్రత్యేక అధికారి జ్యోతి అన్నారు. మంగళవారం గుండ్ల చెరువు సమీపంలోని గురుకుల పాఠశాలను ఆమె తనిఖీ చేశారు. దోమకొండ మండల కేంద్రంలో వన మహోత్సవం కార్యక్రమంలో భాగంగా మొక్కలు నాటిన అనంతరం గురుకుల పాఠశాలను సందర్శించి పరిసరాలను పరిశీలించారు. గురుకుల పాఠశాలలో మరుగుదొడ్లు శుభ్రంగా ఉండేలా చర్యలు తీసుకోవాలని, మెనూ ప్రకారం నాణ్యమైన భోజనం అందించాలన్నారు. అనంతరం అన్నిగ్రామపంచాయతీల వీవోలతో ప్రత్యేక సమావేశాన్ని నిర్వహించి మహిళా శక్తి పనితీరుపై చర్చించారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో ప్రవీణ్‌కుమార్, ఆయాశాఖల అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

విద్యార్థులకు రోబోటిక్స్‌పై శిక్షణ కార్యక్రమం

భిక్కనూరు, జూలై 8(ఆంధ్రజ్యోతి): మండల కేంద్రంలోని ప్రభుత్వ బాలుర ఉన్నత పాఠశాలలో ఎల్‌అండ్‌టీ, సోహం అకాడమీ ఆధ్వర్యంలో మంగళవారం 50 మంది విద్యార్థులకు రోబోటిక్స్‌పై శిక్షణ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులకు బేసిక్ ఎలక్ట్రానిక్ కాంపోనెంట్స్, ఆడ్రినో బోర్డు, వివిధ రకాల సెన్సార్లు పనిచేసే విధానంపై 21 కృత్యాలను చేయించారు. వీరిలో ప్రతిభ కలిగిన 20 మందిని ఎంపిక చేసి వారికి సర్టిఫికెట్లు అందజేశారు. మున్ముందు వీరికి సిల్వర్, గోల్డ్, డైమండ్, ప్లాటీనం చాలెంజెస్ ఉంటాయని వాటిని సకాలంలో పూర్తి చేయాల్సి ఉంటుందన్నారు. ఈ కార్యక్రమంలో ఇంచార్జి హెచ్‌ఎం సుజాత, అకాడమీ మెంటర్లు వర్షిత్‌రెడ్డి, హార్షవర్ధన్‌రెడ్డి, సైన్స్ ఉపాధ్యాయులు తమ్మల రాజు, సిబ్బంది పాల్గొన్నారు.

అయ్యప్ప సేవా సంఘం నూతన కార్యవర్గం

భిక్కనూరు, జూలై 8(ఆంధ్రజ్యోతి): మండలంలోని తిప్పాపూర్ గ్రామ అయ్యప్ప సేవా సంఘం నూతన కార్యవర్గాన్ని మంగళవారం ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. గౌరవ అధ్యక్షుడిగా వీరమల్లి శ్రీనివాస్, నూతన అధ్యక్షుడిగా ఏనుగు రమేష్‌రెడ్డి, ఉపాధ్యక్షుడిగా కుంట నర్సారెడ్డి, కోశాధికారి వంగేటి భాస్కర్‌రెడ్డి, కార్యదర్శిగా వీరమల్లి శ్రీనుబాబు, కార్యవర్గ సభ్యులుగా ఏనుగు బాపురెడ్డి, అంజాగౌడ్, రవీందర్‌గౌడ్, ద్యాగరి సాయిరెడ్డి, తిరుపతి భీంరెడ్డి, బోరెడ్డి శ్రీనివాస్‌రెడ్డి, కొండ సాయిలు, పైడి నరేందర్ రెడ్డి, వంగేటి నర్సారెడ్డిని ఎన్నుకున్నారు. అనంతరం నూతన కార్యవర్గ సభ్యులను ఘనంగా సన్మానించారు.


వర్షాలు కురువాలని హనుమాన్ ఆలయాలకు వెళ్తున్న భక్తులు

వర్షాలు కురవాలని హనుమాన్ ఆలయాల్లో పూజలు

పిట్లం, జూలై 8: వర్షాలు కురవాలని మండలంలోని అల్లాపూర్ గ్రామానికి చెందిన గ్రామస్థులు మంగళవారం హనుమాన్ ఆలయా లకు పాదయాత్రగా బయలు దేరారు. గ్రామపెద్దలు మాట్లాడుతూ వర్షాలు సమృద్ధిగా కురవాలని, పాడి, పంటలు బాగా ఉండాలని గ్రామస్థులు పాదయాత్రగా మండలంలోని 11 హనుమాన్ ఆలయాల్లో పూజలు చేశారు.

దుర్గామాత గుడి కోసం స్థల వితరణ

నసురుల్లాబాద్, జూలై 8 (ఆంధ్రజ్యోతి): మండలంలోని దుర్కి గ్రామానికి చెందిన ఉడుతల నారాగౌడ్ మంగళవారం గ్రామంలో దుర్గమాత గుడి నిర్మాణం కోసం తన సొంత స్థలాన్ని ఆలయ కమిటీ సభ్యులకు ఇచ్చారు. దీంతో గ్రామస్థులు మాట్లాడుతూ దుర్గామాత గుడి నిర్మాణం కోసం ముందుకు వచ్చి తన సొంత స్థలాన్ని ఇచ్చిన ఉడుతల నారాగౌడ్‌కు ఆలయ కమిటీ సభ్యులు, గ్రామస్థులు అభినందించారు.


సమావేశంలో పాల్గొన్న బాన్సువాడ ఆర్టీసీ విశ్రాంత ఉద్యోగులు

రాష్ట్ర కౌన్సిల్ సమావేశంలో పాల్గొన్న ఆర్టీసీ విశ్రాంత ఉద్యోగులు

బాన్సువాడ టౌన్, జూలై 8 (ఆంధ్రజ్యోతి): హైదరాబాద్‌లో మంగళవారం నిర్వహించిన రాష్ట్ర కౌన్సిల్ సమావేశంలో బాన్సువాడ ఆర్టీసీ విశ్రాంత ఉద్యోగులు పాల్గొన్నారు. ఆర్టీసీ భవన నిర్మాణం కోసం సభ్యులు సుమారు రూ.22వేలు అందజేశారు. ఈ కార్యక్రమంలో కౌసర్, మహమూద్, నాగ్‌నాథ్, గంగారాం, శంకర్, నారాయణ, ఫరీద్ తదితరులున్నారు.

వైఎస్ఆర్‌కు ఘన నివాళి

మద్నూర్, జూలై 8 (ఆంధ్రజ్యోతి) : రాష్ట్ర ప్రజలు మర్చిపోకుండా పలు పథకాలను ప్రారంభించిన స్వర్గీయ మాజీ ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖర్ రెడ్డి అని మాజీ సర్పంచ్ విట్టల్ గురూజీ కొనియాడారు. మద్నూర్ మండల కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో స్వర్గీయ మాజీ ముఖ్యమంత్రి వైయస్ రాజశేఖర్ రెడ్డి జయంతి జరుపుకున్నారు. ఈ సందర్భంగా ఆయన చిత్రపటానికి నివాళులు అర్పించారు. విట్టల్ గురూజీ మాట్లాడుతూ కాంగ్రెస్ జెండా ప్రతి పేదవాడి గుండెల్లో నిలిపిన నేత. ప్రతి గ్రామ రాష్ట్రాలలో కాంగ్రెస్ జెండా రెపరెపలాడించిన ధీరుడు, కాంగ్రెస్ పథకాలను ప్రతి ఇంటికి అందించిన మహనీయుడు., పకృతి అవసరం లేకుండా కాంగ్రెస్ పార్టీ అండతో మేఘమథనం, జలయజ్ఞం చేసిన రూప శిల్పి, కాంగ్రెస్ పార్టీలో సామాన్యులకు పెద్దపీట వేసి పదవులు అందించిన నేత, పాదయాత్రతో రాష్ట్ర ప్రజల, రైతన్నల కష్టాలు తెలుసుకొని, కాంగ్రెస్ పార్టీ అధికారంతో. రైతు రుణమాఫీపై తొలి సంతకం చేసిన యోధుడు. పేదలు మర్చిపోని నాయకుడు వైయస్ రాజశేఖర్ రెడ్డి అని కొనియాడారు. ఈ కార్యక్రమంలో బండి హన్మండ్లు, సీనియర్ నేత స్వామి, నాయకులు కుశాల్, సంతోష్, దిగంబర్, అశోక్, తదితరులు పాల్గొన్నారు.

పిట్లం : స్వర్గీయ మాజీ ముఖ్యమంత్రి డాక్టర్ వైఎస్ఆర్ జయంతీ సందర్భంగా కాంగ్రెస్‌పార్టీ ఆధ్వర్యంలో ఆయన జయంతీ వేడుకలు నిర్వహించారు.మంగళవారం జయంతీ సందర్భంగా వైఎస్ఆర్ చిత్రపటానికి మండల అధ్యక్షులు హన్మండ్లు, కాంగ్రెస్ నాయకులు పూలమాలలు వెసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా మండల అధ్యక్షులు మాట్లాడుతూ ఆయన చెసిన సేవలను కొనియాడారు. ఈకార్యక్రమంలో కాంగ్రెస్‌పార్టీ నాయకులు బోడ్లరాజు,శ్రీనివాస్‌రెడ్డి, ఇమ్రాన్, లోకసంతోష్, షకీల్,తదితరులు పాల్గోన్నారు.

తాడ్వాయి : కాంగ్రెస్ పార్టీ మాజీ ముఖ్యమంత్రి డాక్టర్ వైయస్ రాజశేఖర్ రెడ్డి 76వ జయంతి వేడుకలను మండలంలోని దేవి కలాం గ్రామంలో వైయస్సార్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. అనంతరం ప్రభుత్వ పాఠశాలలోని విద్యార్థులకు చాక్లెట్లు పండ్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు జూకంటి వెంకట్ రెడ్డి, సమన్వయ కమిటీ ప్రతాప్ రెడ్డి, తిప్పారపు మోహన్ రెడ్డి, ఎస్సీ విభాగం ఎల్లారెడ్డి నియోజకవర్గ అధ్యక్షులు గైని శివాజీ, యూత్ అధ్యక్షులు అఖిల్ రావు, ఎస్సీ విభాగం అధ్యక్షులు రాజేందర్, మండల నాయకులు సుధాకర్ రావు, రంజిత్ రెడ్డి, శ్రీకాంత్, మేకల రాజు, గ్రామ అధ్యక్షులు రమేష్, మహిళా అధ్యక్షురాలు సావిత్రి, సాయిలు, చందు, రవీందర్ రెడ్డి, రాజు, రాములు, సాయగౌడ్, భూపతిరెడ్డి, బాలరాజు, స్వామి, కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.


పిట్లంలో నివాళులు అర్పిస్తున్న నాయకులు

భిక్కనూరు : భిక్కనూరు మండలకేంద్రంతో పాటుగా మండలంలోని ఆయాగ్రామాల్లో ఉమ్మడి రాష్ట్రమాజీ దివంగత ముఖ్యమంత్రి వైయస్ రాజశేఖర్‌రెడ్డి జయంతిని మంగళవారం కాంగ్రెస్‌పార్టీ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మండలకేంద్రంలోని సినిమా టాకీసు చౌరస్తాలో గల వైయస్ఆర్ విగ్రహానికి, ఆయాగ్రామాల్లో వైయస్ఆర్ చిత్రపటానికి కాంగ్రెస్ నాయకులు పూలమాలల వేసి నివాళులు అర్పించారు. అనంతరం పీసీసీ ప్రధాన కార్యదర్శి బద్దం ఇంద్రకరణ్‌రెడ్డి, గ్రంథాల సంస్థ జిల్లా చైర్మన్ చంద్రకాంత్‌రెడ్డి మాట్లాడుతూ వైయస్ఆర్ చేసిన సేవలను కొనియాడారు. కార్యక్రమంలో విండో చైర్మన్ భూమయ్య, మాజీ ఎంపీపీ గాల్‌రెడ్డి, సీనియర్ నాయకులు ఎడ్ల రాజారెడ్డి, ఏఎంసీ డైరెక్టర్ బాబుమియా, బాపురెడ్డి, రాంచంద్రం, తదితరులు పాల్గొన్నారు.

బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడిని కలిసిన బాన్సువాడ బీజేపీ నాయకులు

బాన్సువాడటౌన్ , జూలై 08 (ఆంధ్రజ్యోతి) :భారతీయ జనతాపార్టీ రాష్ట్ర అధ్యక్షుడిగా ఎన్నికైన ఎన్. రాంచంద్రరావును మంగళవారం బాన్సువాడ బీజేపీ నాయకులు మర్యాదపూర్వకంగా కలిశారు. పుష్పగుచ్ఛం అందజేసి హార్థిక శుభాకాంక్షలు తెలినారు. ఈ కార్యక్రమంలో బీజేపీ జిల్లా ఉపాధ్యక్షుడు పైడిమల్ లక్ష్మీనారాయణ , కార్యదర్శి శంకర్ గౌడ్ , అసెంబ్లీ కన్వీనర్ శ్రీనివాస్ , చిదుర సాయిలు , పట్టణాధ్యక్షుడు కోనాల గంగారెడ్డి , చిరంజీవి , చీకట్ల రాజు , పాశం భాస్కర్‌రెడ్డి , సుధీర్ తదితరులున్నారు.

ఎస్ఆర్ఎన్‌కే కళాశాల ప్రిన్సిపాల్‌గా గంగాధర్

బాన్సువాడటౌన్ , జూలై 08 (ఆంధ్రజ్యోతి) : బాన్సువాడ ఎస్ఆర్ఎన్‌కే ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపల్‌గా ఐ. గంగాధర్ మంగళవారం బాధ్యతలను స్వీకరించారు. ప్రభుత్వ వ్యవసాయ సలహాదారు పోచారం శ్రీనివాస్‌రెడ్డిని మర్యాద పూర్వకంగా కలిశారు. గతంలో ఇక్కడే విధులు నిర్వర్తించిన గంగాధర్ కళాశాలకు ప్రత్యేక గుర్తింపు తీసుకవచ్చారు. ఈ కార్యక్రమంలో కళాశాల సిబ్బంది తదితరులున్నారు.

దేశవ్యాప్త కార్మిక సమ్మెను విజయవంతం చేయాలి

భిక్కనూరు, జూలై 08(ఆంధ్రజ్యోతి): కేంద్ర ప్రభుత్వ కార్మిక వ్యతిరేక విధానాలను నిరసిస్తూ ఈ నెల 9న నిర్వహించనున్న దేశవ్యాప్తసమ్మెలో కార్మికులు పెద్దఎత్తున పాల్గొని విజయవంతం చేయాలని బీఎల్‌టీయూ రాష్ట్ర అధ్యక్షుడు సిద్దరాములు కోరారు. మంగళవారం భిక్కనూరు మండలకేంద్రంలోని శివసాగర్ బీడీ కంపెనీ మేనేజర్‌కు బీఎల్‌టీయూ ఆధ్వర్యంలో సమ్మె నోటీసు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కార్మికులు పోరాడి సాధించుకున్నచట్టాలను ప్రధాని మోదీ రద్దు చేసి పెట్టుబడిదారులు అంబానీ, అదానీలకు ఉపయోగపడే చట్టాలను తీసుకువస్తున్నారని ఆరోపించారు. వెంటనే బీడీ పరిశ్రమపై పెట్టిన ఆంక్షలను ఎత్తివేయాలని జీఎస్టీ, కోఫ్టా చట్టాన్ని రద్దు చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఉపాధ్యక్షులు నాగరపు ఎల్లయ్య, జిల్లా నాయకులు పాల్గొన్నారు.

రామాలయ నిర్మాణానికి రూ.2లక్షల విరాళం అందజేత

భిక్కనూరు, జూలై 08(ఆంధ్రజ్యోతి): భిక్కనూరు మండలంలోని రామేశ్వర్‌పల్లి గ్రామంలో నిర్మిస్తున్న రామాలయానికి కామారెడ్డికి చెందిన గూడెం సుష్మ- శ్రీనివాస్‌రెడ్డి దంపతులు మంగళవారం రూ.2లక్షల విరాళాన్ని అందజేసినట్లు ఆలయ కమిటీ ప్రతినిధులు తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గ్రామంలో గ్రామస్తులు, దాతల సహాకారంతో నిర్మిస్తున్న రామాలయానికి దాతలు ముందుకు రావడం సంతోషంగా ఉందన్నారు. అనంతరం దాతను శాలువతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో గ్రంథాలయ సంస్థ జిల్లా చైర్మన్ మద్ది చంద్రకాంత్‌రెడ్డి, శంకరప్ప, నాగర్తి చిన్నభూంరెడ్డి, కొండల్‌రెడ్డి, నల్లపు శశికుమార్, నాగర్తి మల్లారెడ్డి, నాగర్తి భాస్కర్‌రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

పత్తి పంట పై రైతులకు అవగాహన

కామారెడ్డి రూరల్, జూలై 08: కామారెడ్డి మండలం ఇస్రోజీవాడి గ్రామంలో గల రైతు వేదికలో మంగళవారం పత్తి పంట పై ప్రొఫెసర్ జయశంకర్ విశ్వవిద్యాలయం ద్వారా శస్త్రవేతలు రైతులకు వీసీ ద్వారా అవగాహన కల్పించారు. పత్తి పంటలో తీసుకోవాల్సిన యాజమాన్య పద్ధతులు, చీడపీడల నివారణ పై రైతులకు వివరించారు. అలాగే ఆయిల్ ఫామ్ సాగు పై అవగాహన, ప్రభుత్వం అందిస్తున్న సబ్సిడి వివరాలను తెలిపారు. ఆయిల్ ఫామ్ పెట్టుకునే రైతులు తమ సంప్రదించినట్లయితే వారి ప్రత్యేక అవగాహన కల్పిస్తామని వ్యవసాయ అధికారులు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏఈవోలు దేవేంద్ర, ప్రతీర, రైతులు తదితరులు పాల్గొన్నారు.

ఎమ్మెల్యేకు ఆహ్వానపత్రిక అందజేత

దోమకకొండ, జూలై 08(ఆంధ్రజ్యోతి): దోమకొండ మండలకేంద్రంలోని చాముండేశ్వరీ ఆలయ బోనాల పండుగకు హాజరుకావాలని కోరుతూ మంగళవారం కామారెడ్డి ఎమ్మెల్యే కాటిపల్లి వెంకటరమణారెడ్డికి ఆలయ కమిటీ సభ్యులు ఆహ్వానపత్రికను అందజేశారు. దోమకొండలో పెద్దఎత్తున జరిగే బోనాల పండుగకు హాజరై తీర్థప్రసాదాలను స్వీకరించాలని కోరారు.

మహిళలను ఆర్థికంగా బలోపేతం చేయడమే లక్ష్యం

రాజంపేట, జూలై 8(ఆంధ్రజ్యోతి): మహిళలను ఆర్థికంగా బలోపేతం చేయడమే ఇంద్రమహిళ శక్తి లక్ష్యమని డీపీఎం శోభరాణి తెలిపారు. మండల కేంద్రంలోని మహిళ సమాఖ్య ఇందిరా మహిళశక్తి సంబరాలను మంగళవారం ఐకేపీ కార్యాలయంలో నిర్వహించినట్లు తెలిపారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఇందిరామహిళ శక్తి ఉద్దేశ్యం లక్ష్యాలను తెలుపడం జరిగిందని తెలిపారు. కొత్త సభ్యుల చేర్పు లేదా సంఘాలను ఏర్పాటుచేయడం ప్రతి సభ్యురాలు ఆర్థిక చేయుతతో ఆదాయ అభివృద్ధి కార్యక్రమాలను ఎంచుకోవాలని తెలిపారు. వ్యవసాయ ఆధారిత జీవనోపాదులను కొనసాగించాలని తెలిపారు. ఎస్ఎప్‌బీఎస్ స్కీం ద్వారా భర్త చనిపోయిన వితంతువులకు 20వేలు స్కీం ఉన్నట్లు తెలిపారు. ఈ స్కీంలో లబ్దిపొందాలంటే ఏ ఇతర స్కీములలో లబ్ది పొందని వారు అర్హులుగా నిర్ణయిస్తారన్నారు.ఈ కార్యక్రమంలో అధ్యక్షురాలు లక్ష్మీ,తహసీల్దార్ జానకి, ఎంపీడీఓ రఘురాం, ఏపీఎం సాయిలు తదితరులు పాల్గొన్నారు.

ప్రతి ఒక్కరూ మొక్కలు నాటాలి

గాంధారి, జూలై 8(ఆంధ్రజ్యోతి): మొక్కలను ప్రతి ఒక్కరు నాటాలని మండల ప్రత్యేకాధికారి మురళి అన్నారు. వనమహోత్సవంలో భాగంగా బుధవారం గాంధారి మండల కేంద్రంలో మొక్కలను నాటారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ చెట్లు ఉంటేనే భవిష్యత్తుకు మేలు అని అన్నారు. ప్రతి ఒక్కరు మొక్కలను పెంచాలని సూచించారు.ఈ కార్యక్రమంలో ఎంపీడీఓ రాజేశ్వర్, ఎంపీఓ లక్ష్మీనారాయణ, పంచాయతీ కార్యదర్శి నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

దోమకొండ : దోమకొండ మండలంలోని సీతారాంపూర్ గ్రామంలో వనమహోత్సవాన్ని పురస్కరించుకుని మంగళవారం గ్రామపంచాయతీ కార్యదర్శి శ్రీనివాస్ ఆధ్వర్యంలో ఇంటింటికి మూడు మొక్కల చొప్పున పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తీసుకున్న మొక్కలను నాటి వాటిని సంరక్షించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఫీల్డ్‌అసిస్టెంట్ అంజాగౌడ్, కారోబర్ నత్తి రాంచంద్రం, తదితరులు పాల్గొన్నారు.

గుంతల దారితో అవస్థలు

సదాశివనగర్, జూలై 08(ఆంధ్రజ్యోతి): జాతీయరహదారి నుండి ధర్మారావుపేట్ వెళ్లే ప్రధానరోడ్డులో గుంతలు ఏర్పడటంతో ప్రయాణీకులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. అమర్లబండ, ధర్మారావుపేట్ రెండుగ్రామాల ప్రజలు 24గంటలు ఈ రోడ్డు ద్వారానే వెళ్లవలసి వస్తుంది. అధికారులు సైతం ప్రయాణిస్తున్నప్పటికీ గుంత గురించి పట్టించుకోకపోవడంతో ప్రయాణీకులు తీవ్రంగా ఇబ్బందులు పడుతున్నారు. సంబంధిత అధికారులు స్పందించి గుంతలను పూడ్చాలని ప్రజలు కోరుతున్నారు.

'పరిసరాలు పరిశుభ్రంగా ఉంచుకోవాలి'

రామారెడ్డి, జూలై 8 (ఆంధ్రజ్యోతి):కామారెడ్డి జిల్లా కేంద్రానికి పది కిలోమీటర్ల దూరంలో ఉన్న రామారెడ్డి ప్రభుత్వ దావఖాన పరిధిలో గల సబ్ సెంటర్లను మంగళవారం ఇండ్లలో డ్రైడే ఫ్రైడే నిర్వహించారు. సబ్ సెంటర్ పరిధిలో గల ఇండ్లలోకి వెళ్లి పరిసర ప్రాంతాల చుట్టూ పరిసరాలను, నీటి కుండలను, డ్రైనేజీలను పరిశీలించి శుభ్రం చేయించారు. అనంతరం వైద్యాధికారి డాక్టర్ సురేష్ మాట్లాడుతూ నీటి నిల్వ ఉండకుండా చుట్టుపక్కల జాగ్రత్తలు తీసుకోవాలని తెలిపారు. నిల్వ ఉన్న నీటిలో దోమ లార్వా ఉత్పత్తి చేయడం వల్ల దోమలు ఎక్కువగా అవుతాయి. తద్వారా మలేరియా, డెంగ్యూ విష జ్వరాలు వస్తాయని తెలిపారు. సమాజంలో ప్రతి ఒక్కరు ఈ యొక్క జాగ్రత్తలు పాటించాలని వివరించారు. ఈ కార్యక్రమంలో మండల ప్రత్యేక అధికారి సంజయ్ కుమార్, ఎంపీడీవో ఏలేటి తిరుపతి రెడ్డి, గ్రామ పంచాయతీ కార్యదర్శి క్రాంతి కుమార్, జూనియర్ అసిస్టెంట్ ప్రసాద్, ఏఎన్ఎం మహేశ్వరి, ఆశ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

కొచ్చెరి మైసమ్మ ఆలయంలో ప్రత్యేక పూజలు

నసురుల్లాబాద్, జూలై 8 (ఆంధ్రజ్యోతి): నసురుల్లాబాద్ మండలం మైలారం గ్రామ శివారులో గల కొచ్చేరి మైసమ్మ ఆలయంలో మంగళవారం భక్తులు ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించారు. ఆలయానికి చుట్టుపక్కల గ్రామాల ప్రజలు కాకుండా వివిధ మండలాల భక్తులు వచ్చి అమ్మవారికి నైవేద్యం సమర్పించి మొక్కులు చెల్లించుకున్నారు.

సంస్థాగతంపై కాంగ్రెస్ దృష్టి

(5వ పేజీ తరువాయి)

సమన్వయం ఇప్పటికీ కుదరడం లేదు. బీఆర్ఎస్ నుంచి కాంగ్రెస్‌లో చేరిన ఎమ్మెల్యే ఉన్న నియోజకవర్గాల్లో కూడా పరిస్థితి ఇలానే ఉంది. కామారెడ్డి, ఎల్లారెడ్డి, జుక్కల్, బాన్సువాడ, నిజామాబాద్, నిజామాబాద్ రూరల్, బాల్కొండ, ఆర్మూర్ నియోజకవర్గాల్లో వర్గ విభేదాలు కొనసాగుతునే ఉన్నాయి. అయితే అన్ని నియోజకవర్గాల్లో ముఖ్యనేతల మధ్య సమన్వయం చేయడం సవాళ్లేనని ఆ పార్టీ నేతల్లో చర్చసాగుతోంది. ఉమ్మడి జిల్లా ఇన్‌చార్జ్ మంత్రి సీతక్కతో పాటు ఇటీవల నియమితులైన ఆయా క్యాడర్‌లలోని ఇన్‌చార్జ్‌లు జిల్లాలోని ముఖ్యనేతలను, ద్వితీయ శ్రేణి నాయకులను ఏ స్థాయిలో సమన్వయం చేస్తారో చూడాలి.

మద్నూర్‌లో ఇందిరా మహిళా శక్తి సంబరాలు

మద్నూర్, జూలై 8 (ఆంధ్రజ్యోతి) : ఉమ్మడి మద్నూర్ మండల సమాఖ్యలో మంగళవారం ఇందిరా మహిళ శక్తి సంబరాలు జరుపుకున్నారు. సమావేశం మండల సమాఖ్య అధ్యక్షురాలు రేణుక ఆధ్వర్యంలో జరిగింది. ఈ సమావేశంలో మద్నూర్ ఎంపీడీవో రాణి, డోంగ్లీ ఎంపీడీఓ వెంకట నర్సయ్య హాజరై మహిళా సంఘాలకు ప్రభుత్వం ఇస్తున్న ప్రాధాన్యత అంశాలను సభ్యులకు వివరించారు. అదే విధంగా రాబోయే 2025-26 సంవత్సరానికి సాధించబోయే ప్రగతిని అంశాల వారీగా ఏపీఎం రవీందర్ సభ్యులకు వివరించారు. సంబరాలలో మహిళా సంఘాల సభ్యులు, సిబ్బంది పాల్గొన్నారు.

మహిళలను కోటీశ్వరులు చేసే దిశగా ముందుకు వెళ్లాలి

నసురుల్లాబాద్, జూలై 8 (ఆంధ్రజ్యోతి): ఇందిరా మహిళా శక్తి సంబురాల్లో భాగంగా మంగళవారం మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన ప్రత్యేకమండల సమాఖ్య సమావేశానికి హాజరైన డీపీఎం సాయిలు మాట్లాడుతూ.. మహిళలను కోటీశ్వరులను చేసే లక్ష్యం దిశగా సంఘాల్లో చేరకుండా మిగిలి పోయిన సభ్యులను సంఘాలలో చేర్పించడం, వృద్ధ, కిషోర సంఘాలు చేయాలి. వ్యవసాయేత్ర ఆదాయ కార్యక్రమాలలో భాగంగా ప్రభుత్వ స్కూల్ యూనిఫాంలు ద్వారా ఉపాధి, ఎంటర్‌ప్రైజెస్‌కు రుణాలు ఇచ్చి వారిని అభివృద్ధి చేయాలి అన్నారు. ఈ కార్యక్రమంలో ఐకెపి ఎపిఎం సత్యనారాయణ పాల్గొన్నారు.

మహిళలు ప్రభుత్వ కార్యక్రమాల్లో చురుకుగా పాల్గొనాలి

పెద్ద కొడప్‌గల్, జూలై 08 (ఆంధ్రజ్యోతి): మండలంలో మహిళలు అన్నిరకాల ప్రభుత్వ కార్యక్రమాలలో చురుకుగా పాల్గొనాలని మండల ఐకెపి ఏపీఎం దూప్‌సింగ్ తెలిపారు. మంగళవారం ఐకేపీ కార్యాలయంలో మహిళాశక్తి సంబరాలు నిర్వహించిన సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో మాట్లాడారు. ఈ సందర్భంగా దూప్‌సింగ్ మాట్లాడుతు గతంలో మహిళలు ఆయా రంగాలలో వెనుకబడి ఉండేవారని, ప్రస్తుతం అన్ని రంగాలలో దూసుకపోతున్నారన్నారు. కార్యక్రమంలో మండల ప్రత్యేక అధికారి కిషన్, ఎంపిడివో లక్ష్మీకాంత్ రెడ్డి, మండల సమాఖ్య అధ్యక్షురాలు స్వరూప, సిసి స్వామి గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

వడ్డీ లేని రుణాలు సద్వినియోగం చేసుకోవాలి

గాంధారి, జూలై 8(ఆంధ్రజ్యోతి): గాంధారి ఇందిరా మహిళ శక్తి సంబరాల్లో భాగంగా మహిళా సంఘాలు వడ్డీ లేని రుణాలు సద్వినియోగం చేసుకోవాలని ఎంపీడీవో రాజేశ్వర్ తెలిపారు. మంగళవారం మండల కేంద్రంలో నిర్వహించిన ఇందిరా మహిళ శక్తి సంబరాల్లో భాగంగా వడ్డీ లేని రుణాలు తీసుకుని అభివృద్ధి చెందాలని మహిళలకు ఎంపీడీవో సూచించారు. ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న ఇందిరా మహిళ శక్తి సంబరాలలో ప్రతిమహిళ భాగస్వామ్యురాలై ప్రభుత్వ పథకాల గురించి తెలుసుకోవాలన్నారు. కార్యక్రమంలో మండల సమాఖ్య అధ్యక్షురాలు పుష్ప, కోశాధికారి కవిత, ఏపీఎం గంగారాజు, సీసీలు భూమయ్య, రాజు,అంజయ్య, కాంత్‌రెడ్డి, రాజయ్య, రాజేశ్వర్, రాజయ్య తదితరులు పాల్గొన్నారు.

ట్రిపుల్ ఐటీలో సీటు సాధించిన మేధా

రామారెడ్డి, జూలై 8 (ఆంధ్రజ్యోతి): రామారెడ్డి మండలం రంగంపేట గ్రామానికి చెందిన చట్టుకూరి మేధా పదవ తరగతిలో 581 మార్కులతో ఉత్తీర్ణత సాధించి బాసర ట్రిబుల్ ఐటీలో సీటు సంపాదించింది. నిజామాబాద్ జిల్లా ఇందల్వాయి వసతి గృహంలో చదివి పదవ తరగతి కామారెడ్డి జిల్లా కేంద్రంలోని గౌతం మోడల్ పాటశాల చెందిందని, విద్యార్థిని తలిదండ్రులు తెలిపారు. ఈ సందర్భంగా విద్యార్థిని 9వ తరగతి వరకు ఇందల్వాయి బాలికల వసతి గృహం, కామారెడ్డి జిల్లా కేంద్రానికి చెందిన గౌతం మోడల్ పాఠశాలల ప్రథమ ఉత్తీర్ణత సాధించిన మేధాకు తల్లిదండ్రులకు అభినందనలు తెలిపారు.

నూతన ఎస్సైకి సన్మానం

నసురుల్లాబాద్, జూలై 8 (ఆంధ్రజ్యోతి): నసురుల్లాబాద్ మండల పోలీస్‌స్టేషన్‌కు నూతనంగా బదిలీపై వచ్చిన ఎస్సై రాఘవేంద్రకు మంగళవారం బీఆర్ఎస్ పార్టీనాయకులు ఎస్సైకి శాలువా, పూలమాలలతో సత్కరించి స్వాగతం పలికారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ నాయకులు అల్లం రాములు, టేకుర్ల సాయి, కొనింటి రాము, మంగలి సాయి తదితరులు ఉన్నారు.

రామారెడ్డి ఎస్సైకి సన్మానం

రామారెడ్డి, జూలై 8 (ఆంధ్రజ్యోతి): కామారెడ్డి జిల్లా కేంద్రానికి పది కిలోమీటర్ల దూరంలో ఉన్న రామారెడ్డి పోలీస్ స్టేషన్ ఎస్సై లావణ్యకు రామారెడ్డి కాంగ్రెస్ మండల వర్కింగ్ కమిటీ అధ్యక్షుడు మద్దికుంట నర్సాగౌడ్ , యువ నాయకుడు శాలువా, స్వీట్‌ను అందజేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడారు. పార్టీలకు అతీతంగా పోలీస్ సేవలు ఉంటాయని అన్ని పార్టీల ప్రజలు సహకరిస్తే బాగుంటుందని పలు సలహాలు, సూచనలు, పద్ధతులను వివరించారు.

మహిళా సంక్షేమమే ప్రభుత్వాల ధ్యేయం

రామారెడ్డి, జూలై 8 (ఆంధ్రజ్యోతి): మహిళా సంక్షేమమే కేంద్ర, రాష్ట్రాల ధ్యేయమని రామారెడ్డి మండల ప్రత్యేక అధికారి డాక్టర్ సంజయ్ కుమార్ పేర్కొన్నారు. రామారెడ్డి మండల కేంద్రంలో మంగళవారం ప్రత్యేక సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. మహిళా సంఘాలకు అందరు కలిసి ఉంటేనే అభివృద్ధి సాధించవచ్చని పలు సలహాలు, సూచనలు, పద్దతులను వివరించారు. కార్యక్రమంలో మండల ఐకెపి ఏపిఎం ప్రసన్నకుమార్, సిసిలు ప్రతాప్, దుర్గదాస్, శ్రీనివాస్, భూమా గౌడ్, మండల సమైక్య అధ్యక్షురాలు, గ్రామ సంఘాల నేతలు, నాయకులు మహిళలు తదితరులు పాల్గొన్నారు.

ప్రతీ గ్రామ సంఘానికి మూడు కొత్త సంఘాలు

లింగంపేట, జులై 8 (ఆంధ్రజ్యోతి) : ప్రతీ గ్రామ మహిళా సంఘానికి మూడు కొత్త సంఘాలు ఏర్పాటు చేసుకోవాలని డీపీఎం ఫైనాన్స్ రాజయ్య అన్నారు. ఆయన మంగళవారం లింగంపేటలో నిర్వహించిన ఇందిరా మహిళా శక్తి సంబరాల్లో బాంగంగా ఏర్పాటు చేసిన సమాఖ్య సమావేశానికి హజరయి మాట్లాడారు. కిషోర్ బాలికల సంఘం ఏర్పాటు చేయాలని ఆయన సూచించారు.

ఇల్లు కోల్పోయిన కుటుంబానికి ఆర్థిక సహాయం అందజేత


ఆర్థిక సహాయాన్ని అందజేస్తున్న దృశ్యం

ఎల్లారెడ్డి రూరల్, జూలై 8 (ఆంధ్రజ్యోతి): ఎల్లారెడ్డి మండల పరిధిలోని మల్కాపూర్ గ్రామానికి చెందిన వైస్ ఎంపీపీ, బీజేపీ మండల నాయకులు పెద్దిడ్ల నర్సింలు నూతనంగా నిర్మించుకుంటున్న ఇల్లు వివాదాస్పదమై కూల్చివేసిన సంగతి తెలిసి మంగళవారం బీజేపీ నాయకులు పైడి ఎల్లారెడ్డి మల్కాపూర్ గ్రామానికి వెళ్లి బాధిత కుటుంబాన్ని పరామర్శించారు. కూల్చివేసిన ఇంటి నిర్మాణాన్ని పరిశీలించి విచారణ వ్యక్తం చేశారు. అనంతరం బాధిత కుటుంబానికి రూ.లక్ష ఆర్థిక సహాయం చేశారు. అనంతరం ఆయన మాట్లాడు తూ పార్టీ కార్యకర్తలు అంతా తోడై నర్సింలు ఇంటి నిర్మాణానికి కావాల్సిన ఆర్థిక సహాయం చేస్తామ న్నారు. నర్సింలుకు జరిగిన అన్యాయం గురించి న్యాయస్థానాన్ని ఆశ్రయిస్తామని, అక్రమ రుజువు కాకపోతే ఇందులో కుట్రకోణం ఉందని తేలితే ఈ ఘాతుకానికి పాల్పడిన వారిని శిక్షించే దాకా పోరాడతామన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్సీ జనార్ధన్‌రెడ్డి, బీజేపీ జిల్లా అధ్యక్షులు రాజులు, స్థానిక నాయకులు నక్క గంగాధర్, బాగయ్య, సతీష్, తదితరులు పాల్గొన్నారు.